జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 18 ఆగస్టు 2026 పేజీలు : 8

# అదిలాబాద్ కాంగ్రెస్‌లో మళ్ళీ భగ్గుమన్న వర్గ విభేదాలు



# తగ్గిన ఓట్లు




## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముసాయిదా జాబితా విడుదల

## కొత్త జాబితా ప్రకారం 20,18,249 మంది ఓటర్లు

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3,20,942 మంది ఓటర్లు తగ్గారు

## సెప్టెంబరు 16 వరకు అభ్యంతరాల స్వీకరణ

ఆదిలాబాద్

ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)- 2026 ముసాయిదా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితాను ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో సర్‌కు ముందు 23,39,191 మంది ఓటర్లు ఉండగా.. ముసాయిదా జాబితా ప్రకారం ఓటర్లు సంఖ్య 20,18,249కు చేరింది. ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3,20,942 మంది ఓటర్లు తగ్గారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన ముసాయిదా జాబితా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ నియోజకవర్గాల కార్యాలయాల్లో అందుబాటులో ఉంటుందని ఎన్నికల సంఘం తెలిపింది. బీఎల్‌వోల వద్ద ఉన్న జాబితాలో ప్రజలు తమ వివరాలు చూసుకోవడానికి అవకాశం ఉందన్నారు. సోమవారం నుంచి వచ్చే నెల 16 వరకు ముసాయిదా అభ్యంతరాలపై నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం విచారించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. అభ్యంతరాలను పూర్తిస్థాయిలో పరిష్కరించి అక్టోబరు 19న ప్రత్యేక సమగ్ర సవరణ-2026 తుది ఓటరు జాబితాను ప్రదర్శించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.



# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమం లో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీతో కలిసి హాజరైన కలెక్టర్ అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణులతో కలిసి



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ ఆగస్టు 17, ప్రజా జ్యోతి** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా కేంద్రం లోని జనకాపూర్ కు చెందిన సొన్నాయిల మానస తనకు దివ్యాంగుల పింఛను ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం అంకుషాపూర్ కు చెందిన సోగాల కోమల్ తనకు జనకాపూర్ శివారులో గల పట్టా భూమిని కొలతలు నిర్వహించి హద్దులు నిర్ధారించాలని కోరుతూ దరఖాస్తు అంద జేశారు. ఆసిఫాబాద్ మండలం పర్సానంబాల గ్రామానికి చెందిన దుర్గం హనుమంతు తాను సాగు చేస్తున్న భూమికి పట్టాదారు పాసుపుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన కాంపెల్లి రవీందర్ తన కుమారుడికి గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఎస్. భాస్కర్ రావు తనకు దహేగాం మండలం లగ్గాం గ్రామ శివారులో గల భూములకు పట్టా పాస్ పుస్తకాలు జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం రహపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పి. శ్రీనివాస్ తాను సర్పంచ్ గా పనిచేసిన కాలం పెండింగ్ బిల్లులను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.



కాగజ్ నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామానికి చెందిన సయ్యద్ జుబేర్ తనకు దివ్యంగా పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నేటి నుండి నిర్వహించడం జరుగుతుందని, అర్జీదరులు తమ సమస్యలపై మండల స్థాయిలో దరఖాస్తు చేసినట్లయితే అక్కడే పరిష్కరించడం జరుగుతుందని, అక్కడ పరిష్కారం కానట్లయితే జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించవచ్చని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## జన్నారం ఐటిఐ లో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ

### 100 కు పైగా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు





**జన్నారం,ఆగస్ట్17(ప్రజాజ్యోతి)** జన్నారం ప్రభుత్వ ఐటిఐ/ఏటీసీ కళాశాలలోసోమవారం రోజున ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషి ప్ మేళ నిర్వహించారు.ఈ మేళాలో మద్రాస్ ఆటోమొబైల్స్ లిమి టెడ్ అసిస్టెంట్ మేనేజర్ తేజస్ బాబు, వి ఎల్ ఆర్ ఫ్యాబ్రికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ ఆర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఎల్ అండ్ టి కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి నుండి మారుతి ఫోర్ మెన్, ఆదర్శ ఆటోమొబైల్స్ హెచ్ఆర్,మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 100కు పైగా ఐటిఐ ఎటిసి విద్యార్థులు పాల్గొన్నారు వివిధ కంపెనీల హెచ్ఆర్ మేనేజర్లు మాట్లాడుతూ ఐటిఐ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి అప్రెంటిస్షిప్ ఖాళీలుగా ఉన్నాయని తెలిపారు అప్రెంటిస్షిప్ ద్వారా నైపుణ్యాలు మెరుగుపడిన అనంతరం ప్రవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు మంచి వేదిక అని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ వై రమేష్ మాట్లాడు తూ విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు.

## కాంగ్రెస్‌లో సుర సంజయ్‌కు కీలక బాధ్యత

**జైపూర్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ కమిటీలో సుర సంజయ్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు.జైపూర్ మండలం లోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల విశ్వంభర్ రెడ్డి ఆధ్వర్యంలో సుర సంజయ్‌ను మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిం చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుర సంజయ్ నాయకత్వంలో మండలం లో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పార్టీ కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ



వేముల రవి, రామారావుపేట సర్పంచ్ పులి రాజశేఖర్,ఎల్కంటి, సర్పంచ్ గుడెల్లి శ్రీనివాసరెడ్డి,వేలాల సర్పంచ్ డేగ స్వప్న--నగేష్, చీర్ల శిశిందర్ యాదవ్,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియా జుద్దీన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసిపేట సతీష్ కు మార్, కుర్మా కాసు బీరయ్య,గ్రామ నాయకులు,యువత పాల్గొన్నారు

## పచ్చదనం పేరుతో నిధులు దుర్వినియోగం



**మంచిర్యాలరూరల్ ఆగష్టు17(ప్రజాజ్యోతి)** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ ఏరియాలో కోనోకార్పస్ మొక్కలు గుబురుగా, ఎత్తుగా పెరగడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. మొక్కలను సకాలంలో కత్తిరించడంతో పాటు పరిసరాలను శుభ్రపరచడంలో కార్పొరేషన్ సానిటేషన్ విభాగం నిర్లక్ష్యం వహిస్తోందని ప్రజలు అంటున్నారు. మొక్కల కింద ఆకులు,కొమ్మలు పేరుకుపోవడంతో పరిసరాల పరిశుభ్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.గుబురుగా పెరిగిన మొక్కల కారణంగా రహదారి పరిసరాల్లో దృశ్యమానత, అలెర్జీ, కార్బన్ డయాక్సైడ్ గాలి ప్రసరణ వంటి అంశాలపై కూడా స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.మొక్కలు ఎత్తుగా,గుబురుగా పెరిగిన నేపథ్యంలో వాటిని పూర్తిగా తొలగించి, తొలగించిన ఆకులు,కొమ్మలను వెంటనే తరలించాలని స్థానికులు కోరుతున్నారు.పచ్చదనం పేరుతో పనికిరాని మొక్కలు నాటడంతో ప్రజాధనం వృధా అయిందని నిపుణులు పేర్కొంటున్నారు. కార్పొరేషన్ అధికారులు శ్రీరాంపూర్ ఏరియాను పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## డిఫెన్స్ రంగంలో అవకాశాలపై అవగాహన కార్యక్రమం



**మంచిర్యాలరూరల్ ఆగష్టు17(ప్రజాజ్యోతి)** శ్రీహర్ష జూనియర్ కళాశాలలో మంచిర్యాల జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు డిఫెన్స్ రంగంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సైన్యంలో ఉన్నత అవకాశాలు, ఉద్యోగాల సాధనకు అవసరమైన ప్రణాళిక, శిక్షణపై నిపుణులు అవగాహన కల్పించారు. బ్రిగేడియర్ వై.శర్వణ్ కుమార్,మాజీ అధ్యక్షుడు సర్వీస్ సెలెక్షన్ బోర్డ్ ఇండియా,కల్నల్ పి.రమేష్ కుమార్,రిటైర్డ్ మాజీ డైరెక్టర్ తెలంగాణ సైనిక్ వెల్ఫేర్, హవల్దార్ బి.భాస్కర్,మాజీ అధ్యక్షుడు మంచిర్యాల జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం,బూర రవి, జనరల్ సెక్రటరీ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.పోలీస్ కానిస్టేబుల్,ఎస్ఐ, ఫారెస్ట్, ఎక్సైజ్,ఫైర్,ఆర్మీ,నేవీ, ఎయిర్‌ఫోర్స్ వంటి విభాగాల్లో ఉద్యోగాలు సాధించేందుకు విద్యార్థులు ఇప్పటి నుంచే ఏ విధంగా సిద్ధం కావాలో వివరించారు. భవిష్యత్‌లో డిఫెన్స్ రంగంలో పెరు గుతున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శ్రీ హర్ష కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగ పడే డిఫెన్స్,ఏఐ,సైబర్ క్రైమ్ వంటి అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో ఇంగ్లిష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పోటు మనోహర్ రెడ్డి,తనుగుల శ్రావణ్,ప్రిన్సిపాల్ ఏ. లావణ్య,ఆరెల్లి అనిత, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

– బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



జైపూర్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు.జైపూర్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.పార్టీ అధిష్టానం మేరకు ఆందోళన చేపట్టినట్లు నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కళ్యాణలక్ష్మీ--షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేసిందని వారు ఆరోపించారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచే పథకాన్ని వెంటనే పునరుద్ధరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్లు

**ఈ నెల 20న కౌన్సెలింగ్.. 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీల భర్తీ**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):2026--27 విద్యా సంవత్సరానికి మంచిర్యాల జిల్లా పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఏర్పడే ఖాళీలను భర్తీ చేసేందుకు ఈ నెల 20న స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లా పరిధిలోని 5 బాలుర, 4 బాలికల గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు వివిధ కమ్యూనిటీ, కులాల వారీగా అందుబాటులో ఉండే ఖాళీల ఆధా రంగా ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులకే స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనాథ, సెమీ అనాథ విద్యార్థులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 20న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలలోపు నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదా యంలో స్వయంగా హాజరై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం 2 గంటల అనంతరం మెరిట్ జాబితా రూపొందించి, నిబంధనల ప్రకారం 9 గురుకుల పాఠశాలల్లోని ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. కమ్యూనిటీకి చెందిన అనాథ, సెమీ అనాథ విద్యార్థులకు ప్రాధాన్యత ఇచ్చిన అనంతరం మిగిలిన ఖాళీలను ప్రవేశ పరీక్ష ర్యాంక్ కార్డులోని మెరిట్ క్రమం ఆధారంగా భర్తీ చేస్తామని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు ప్రవేశ పరీక్ష ర్యాంక్ కార్డు, కులం లేదా కమ్యూనిటీ ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, అనాథ, సెమీ అనాథకు సంబంధించిన ధ్రువపత్రాలతో పాటు ఇతర సంబంధిత పత్రాలను తీసుకురావా లని కలెక్టర్ సూచించారు. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## తాటిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అభివృద్ధి పనుల గురించి ప్రజా వాణి లో అప్లికేషన్ ఇచినా సర్పంచ్ వెంకటేష్:




కాసిపెట, అగస్టు 16 (ప్రజాజ్యోతి): కాసిపేట మండలం మంచిర్యాల జిల్లా తాటిగూడ గ్రామ సర్పంచ్ మడావి.వెంకటేష్ ఈ రోజు కాసిపేట మండలంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణిలో గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించిన దరఖాస్తు ఎం పి డి ఓ కి ఇవ్వాడమే జరిగింది... ఇంధు లో ప్రధానాంగ నూతన గ్రామ పంచాయతీ కి కరెంట్ మంజూరు చెయ్యాలి,దిశ మోడల్ స్కూల్ కి టాయిలెట్స్ మంజూరు చెయ్యాలి ,వి ఓ భవన్ మంజూరు చెయ్యాలి,నూతన గ్రామ పంచాయతీకి ప్రహరీ మంజూరు చేయాలి ,వ్యవసాయ రైతు దేవుడు మంజూరు చెయ్యాలి అని దరఖాస్తు ఇచ్చా నని సర్పంచ్ గారు చెప్పారు...ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ ఇ తారా శాకాల అధికారులు పాల్గొన్నారు..

## నస్పూర్‌లో 18న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్**



మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి): సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలో ప్రతి నెల నిర్వహిస్తున్న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఈ నెల 18న నస్పూర్ కాలనీలో నిర్వహించనున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నస్పూర్‌లోని మనోరంజన్ సముదాయ్‌లో ఈ శిబిరం కొనసాగుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోని మాతా రీసెర్చ్ సెంటర్‌కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించనున్నట్లు ఎస్. అనిల్ కుమార్ తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో పాటు మలబద్ధకం, పక్షవాతం, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు కూడా అందజేయనున్నట్లు డీజీఎం ఎస్. అనిల్ కుమార్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.

## భూ సమస్యను పరిష్కరించాలని ప్రజావానిలో పిర్యాదు



జన్నారం,ఆగస్ట్17(ప్రజాజ్యోతి)జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన కొత్త వేణు గోపాల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మండలకేంద్రం పోనకల్ శివారులోని 361/11 సర్వే నెంబరులో సరిహద్దుల వివాదం జరుగుతుందని ప్రభుత్వ నిబందనల ప్రకారం అక్కడ ఆ సమస్యపై తగిన విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలనీ నోడల్ అధికారి ఉమర్ షరీఫ్,తహశీల్దార్ బక్కయ్య లకు కొత్త వేణుగోపాల్ ఫిర్యాదు అందచేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన మండల తహసిల్దార్ బక్కయ్య దీనిపై తగిన విచారణ జరిపించి ఎవరు నష్టపోకుండా చూస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలకు దూరంగా.. విద్యార్థులకు పండ్ల పంపిణీ

**ఖమన ఉప సర్పంచ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం**



ఆసిఫాబాద్ , ఆగస్టు 17 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం ఖమన గ్రామ ఉప సర్పంచ్ లాహు కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని వాంకిడి పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను ఆడంబరాలకు దూరంగా నిర్వహిస్తూ విద్యార్థుల మధ్య సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు అందజేసి వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధిపై శ్రద్ధ చూపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులను ప్రోత్సహించేలా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఉప సర్పంచ్ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ చేయడంపై పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. జన్మదిన వేడుకలను సామాజిక సేవా కార్యక్రమంగా నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించారని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# మంచిర్యాల లో భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

## నాగుల పుట్టలు, దేవాలయాలు, గోదావరి నది వద్ద పోటెత్తిన భక్తులు



**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో భక్తి సందడి నెలకొంది. పలు దేవాలయాల్లోని నాగుల పుట్టల వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించగా, మంచాల పట్టణంలోని గోదావరి నది వద్దకు కూడా భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరి నదికి చేరుకున్న భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి నాగదేవతలను, దేవతామూర్తులను భక్తితో స్మరించుకున్నారు. నాగుల పంచమి సందర్భంగా మహిళలు నాగుల పుట్టల వద్ద పసుపు, కుంకుమలు సమర్పించి దీపాలు వెలిగించి దీపారాధన చేశారు. చదుమిడి, చిమ్మి, కేసరి తదితర నైవేద్యాలను సమర్పించి కొబ్బరికాయలు కొట్టి తాంబూలం సమర్పించారు. పాలు పోసి నాగేంద్రస్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సమీపంలోని దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. పట్టణంలోని పాత గర్మిళ్ల ప్రాంతంలో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలోని నాగుల పుట్ట వద్ద ఉదయం నుంచే మహిళలు బారులు తీరారు. ఉదయం వర్షం కురిసి పరిసర ప్రాంతాలు బురదమయంగా మారినప్పటికీ భక్తులు ఏమాత్రం వెనుకాడకుండా నాగేంద్రస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. తమ కుటుంబాలు సుఖసంతోషాల తో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సంతానం, ఐశ్వర్యం, శాంతి సమృద్ధిగా కలగాలని నాగదేవతలను ప్రార్థించారు. ఇదిలా ఉండగా మంచాల పట్టణంలోని గోదావరి నది వద్ద కూడా భక్తుల సందడి కనిపించింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు గోదావరి నదికి చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించారు. నదిలో స్నానాలు చేసిన అనంతరం సమీపంలోని ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి తల్లి కృపతో తమ కుటుంబాలకు శుభాలు కలగాలని, నాగదేవతల అనుగ్రహంతో సర్వరోగాలు, కష్టాలు తొలగి సుఖశాంతులు కలగాలని భక్తులు ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మాట్లాడుతూ నాగుల పంచమి హిందూ సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన పర్వదినమని తెలిపారు. నాగదేవతలను పూజించడం ద్వారా ప్రకృతి, జీవరాశుల పట్ల గౌరవభావాన్ని వ్యక్తం చేస్తారని పేర్కొన్నారు. నాగపంచమి రోజున నాగదేవతలకు పసుపు, కుంకుమ, పూలు, పాలు, నైవేద్యాలు సమర్పించి కుటుంబ క్షేమం, సంతాన సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కోసం ప్రార్థించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భూమిపై, ఆకాశంలో, స్వర్గలోకంలో ఉన్న సమస్త నాగదేవతలకు నమస్కరిస్తూ వారి అనుగ్రహం అందరిపై ఉండాలని ప్రార్థించే శ్లోకాన్ని ఈ సందర్భంగా భక్తులు పఠించారు.

"సర్వనాగాః ప్రీయన్తాం మే యే కేచిత్ పృథ్వీతలే ।
యే చ హెలిమరీచిస్థా యే దివి త్రిదివేషు చ ॥"

అనే శ్లోకానికి భూమిపై, ఆకాశంలో, స్వర్గంలో ఉన్న సమస్త నాగదేవతలకు నమస్కరిస్తూ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకోవడం ప్రధాన భావమని పురోహితులు వివరించారు. నాగదేవతలను భక్తితో ఆరాధించడం, వాటికి ఎలాంటి హాని కలిగించకుండా ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. నాగుల పుట్టల వద్ద మహిళల పూజలు, దేవాలయాల్లో ప్రత్యేక అర్చనలు, గోదావరి నది వద్ద భక్తుల పుణ్యస్నానాలతో మంచిర్యాల ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు, మహిళలు, వృద్ధులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలకు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో నాగేంద్రస్వామిని కొలిచారు. భక్తులు పరస్పరం నాగ పంచమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నాగదేవతల కరుణాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శాంతి సమృద్ధిగా కలగాలని భక్తులు ఆకాంక్షించారు. నాగదేవత ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికీ నాగ పంచమి శుభాకాంక్షలు తెలిపారు.

# బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):** బాధితుల నుంచి అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలు, ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్వయంగా పరిశీలించారు. ఫిర్యాదుల స్వభావం, బాధితుల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఆయా సమస్యలపై పారదర్శకంగా విచారణ జరిపి, వాస్తవాలను నిగ్గు తేల్చి బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ప్రతి సమస్యను బాధ్యతగా పరిగణించి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖను ఆశ్రయించినప్పుడు వారి ఫిర్యాదులను సానుకూలంగా స్వీకరించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని సీపీ స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలకు వేగంగా స్పందించడంతో పాటు శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ నిరంతరం కృషి చేస్తోందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం, బాధితులకు సకాలంలో న్యాయం చేయడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పట్టాలు లేక ఇబ్బందులు.. అధికారులకు ఉప సర్పంచ్ వినతి




**ఆసిఫాబాద్, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబార గ్రామంలోని రాజీవ్‌నగర్‌లో గత 35 ఏళ్లుగా నివాసం ఉంటున్న 50 కుటుంబాలకు వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని బంబార ఉప సర్పంచ్ జాడి సంతోష్ కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్‌నగర్‌లో సుమారు 50 కుటుంబాలు మూడు దశాబ్దాలకు పైగా నివాసం ఉంటున్నప్పటికీ ఇప్పటివరకు ఇంటి పట్టాలు మంజూరు కాలేదన్నారు. పట్టాలు లేకపోవడంతో భూములకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు ఆయా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. అధికారులు స్పందించి రాజీవ్‌నగర్‌లో నివాసం ఉంటున్న 50 కుటుంబాలకు వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. భూములకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి పట్టాల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలంగా నివాసం ఉంటున్న కుటుంబాలకు భూమిపై చట్టబద్ధమైన భద్రత కల్పించేందుకు పట్టాలు మంజూరు చేయాలని జాడి సంతోష్ కోరారు.

# మలేరియా కేసులపై అప్రమత్తం

### రెండు గ్రామాల్లో దోమల మందు పిచికారీ.. 53 మందికి పరీక్షలు



**ఆసిఫాబాద్ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి బంబారా ఉపకేంద్రం పరిధిలోని గోయాగాం గ్రామ పంచాయతీ రాజులగూడ, కానర్గామ్ ఉపకేంద్రం పరిధిలోని వెల్గి గ్రామపంచాయతీ ఖేదేగాం కొలంగూడలో రెండు మలేరియా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగేందర్, మలేరియా నియంత్రణ అధికారి డాక్టర్ వినయ్ ఆదేశాల మేరకు ఆరోగ్య సిబ్బంది ఆయా గ్రామాల్లో దోమల మందు పిచికారీ చేశారు. ఇంటింటికీ మందు పిచికారీ చేయడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. నీటి నిల్వల వల్ల మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు వృద్ధి చెందుతాయని అవగాహన కల్పించారు. పూలకుండీలు, కూలర్లు, పాత టైర్లు, టబ్బులు, ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, వారానికి కనీసం ఒకసారి పరిసరాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో నీటిని కాచి చల్లార్చి తాగాలని తెలిపారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించి 53 మందిని పరీక్షించారు. జ్వరంతో ఉన్న ఇద్దరి నుంచి రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి రవిదాస్, ఎంఎల్‌హెచ్‌పీ ఉమారతనమాల, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్త పార్వతి పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రజావాణి కార్యక్రమం లో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీతో కలిసి హాజరైన కలెక్టర్ అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు మందమర్రి మండలం క్యాతనపల్లిలోని గాంధీనగర్‌కు చెందిన లింగంపల్లి లక్ష్మి తాము దినసరి కూలీగా పనిచేస్తూ జీవిస్తున్నామని, రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన మొగిలి మల్లయ్య తనకు వారసత్వంగా వచ్చిన భూమిని అన్నదమ్ములు దౌర్జన్యంగా ఆక్రమించుకొని బెదిరిస్తున్నారని, ఈ విషయంలో న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం మాల గురుజాల గ్రామ సర్పంచ్ పెద్దబోయిన శ్యామలత తమ గ్రామ రైతుల పంటల సాగు కోసం మత్తడి మరమ్మతులకు తక్షణ సహాయం అందించాలని కోరారు. లక్సెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గవ్వల రాజమణి, పెరుగు తిరుపతి తమ పట్టా భూముల్లో సాగు కోసం ఉచిత విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని వేర్వేరుగా దరఖాస్తులు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని ఆండాళమ్మ కాలనీకి చెందిన ఒరుగంటి నరసమ్మ తమ ఇంటి పక్కనే డంపింగ్ యార్డు ఉండటంతో దోమలు, ఈగల బెడదతో ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, డంపింగ్ యార్డును తొలగించి తగిన న్యాయం చేయాలని కోరారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కాలనీకి చెందిన భాగ్యలక్ష్మి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజావాణి కార్య క్రమంలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, అర్హతలు మరియు సమస్య స్వభావాన్ని పరిగణనలోకి తీసుకొని త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజల సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నారాయణకు సహకార సంఘం అధ్యక్ష పదవి దక్కేనా?


వాంకిడి కాంగ్రెస్‌లో సీనియర్లలో ఉత్కంఠ
నారాయణకు కీలక పదవి దక్కకపోతే వలసలేనా?
వాంకిడి కాంగ్రెస్‌లో జోరుగా రాజకీయ చర్చ

**ఆసిఫాబాద్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గుర్నులే మేఘజీ నియామకం కావడంతో పార్టీ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. కొత్త నాయకత్వంపై ఆశలు వ్యక్తమవుతున్నప్పటికీ, మాజీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణకు భవిష్యత్తులో ఎలాంటి కీలక బాధ్యత అప్పగిస్తారనే అంశంపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా నారాయణకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్ష పదవి దక్కుతుందా? అనే చర్చ జోరుగా సాగుతోంది. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీతో కొనసాగుతున్న సీనియర్ నాయకుల్లో నారాయణ ఒకరని పార్టీ కార్యకర్తలు పేర్కొంటున్నారు. పార్టీకి అనుకూల పరిస్థితులు లేని సమయంలోనూ కార్యకర్తలను సమన్వయం చేస్తూ గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

**నారాయణకు కీలక పదవి దక్కకపోతే వలసలేనా?**

**వాంకిడి కాంగ్రెస్‌లో జోరుగా రాజకీయ చర్చ**

మాజీ మండల అధ్యక్షుడు నారాయణకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్ష పదవి వంటి కీలక బాధ్యత దక్కకపోతే కొంతమంది సీనియర్ నాయకుల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందనే గుసగుసలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా రాజకీయ ప్రాధాన్యత దక్కకపోతే కొందరు సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడే పరిస్థితి ఏర్పడవచ్చనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కొత్త నాయకత్వంతో పాటు పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేసిన సీనియర్ల అనుభవాన్ని వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని కార్యకర్తలు చెబుతున్నారు. వ్యక్తిగత విభేదాలు, వర్గ రాజకీయాలకు తావులేకుండా సీనియర్, జూనియర్ నాయకులందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్ష పదవిపై అధికారిక నిర్ణయం వెలువడాల్సి ఉండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. నారాయణకు కీలక బాధ్యత అప్పగిస్తారా? సీనియర్ నాయకులను ఏ విధంగా సమన్వయం చేస్తారు? అనే అంశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. అధిష్ఠానం నిర్ణయం అనంతరం వాంకిడి మండల కాంగ్రెస్‌లో రాజకీయ పరిణామాలు ఏ మలుపు తిరుగుతాయో వేచి చూడాల్సి ఉంది.




## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలు పరిష్కరించాలి



**రామకృష్ణాపూర్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మునిసిపాలిటీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించి లబ్ధిదారుల సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, చెట్ల పొదలు, ప్రహరీ గోడ వంటి సమస్యలను మునిసిపల్ కమిషనర్ మురళీకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. సమస్యలను మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి కూడా తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె రాజు, గుర్రం శ్రీనివాస్, పల్లె శ్రీదేవి, యాకూబ్ అలీ, జంగం కళ, విద్యాసాగర్ రెడ్డి, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, సృజన, ఎర్రబెల్లి రాజేష్, కొక్కుల సతీష్, కట్ల రమేష్, నక్క శ్రీనివాస్, మస్కం సంపత్, నాగుల రాజ్‌కుమార్, జోగుల వెంకటేశ్వర్లు, నేరెళ్ల చంద్రయ్య, రాంసాయి, శంకర్, రాజు, రాజేశ్వరి, దీప, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలు, కోతుల బెడదను అరికట్టాలి

**మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కు వినతి పత్రం**



**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని శ్రీరాంపూర్ కాలనీ, కటిక దుకాణాల సమీపం, అండర్ బ్రిడ్జి వద్ద కొత్త రోడ్డు, అరుణ్ అక్కనగర్ ప్రాంతాల్లో విపరీతంగా పెరిగిన వీధి కుక్కలు, కోతుల బెడదను వెంటనే అరికట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతూ కాలనీ వాసులు మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కాలనీల్లో రాత్రింబవళ్లు కుక్కలు, కోతులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయని వారు తెలిపారు. చిన్నారులు పాఠశాలలకు వెళ్లేందుకు, బయట ఆడుకునేందుకు భయపడుతున్నారని, ఇప్పటికే కొంతమంది పిల్లలపై కుక్కలు, కోతులు దాడి చేసి గాయపరిచాయని పేర్కొన్నారు. కార్మికులు, మహిళలు తెల్లవారుజామున, రాత్రి వేళల్లో విధులకు వెళ్లే సమయంలో కుక్కలు వెంటపడి దాడి చేస్తున్నాయని, దీంతో రేబిస్ వంటి ప్రమాదకర వ్యాధుల ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే కోతులు ఇళ్లపైకి ఎక్కి కొట్టుకోవడం, దూకడం వల్ల రేకులు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోతున్నామని కాలనీవాసులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కుక్కలు, కోతుల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కాలనీవాసుల వినతిపై మున్సిపల్ కమిషనర్ అన్వేష్ స్పందిస్తూ సమస్యను పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బానోతు రాజు నాయక్, వేముల కిరణ్, మడ్డపల్లి రవీందర్, రామిల్ల రాజు, గట్టు కార్తిక్, కోరే శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యులు బెంజమిన్ అనారోగ్యంతో మృతి

**బెంజమిన్ మృతికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సంతాపం**



**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యులు బెంజమిన్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బెంజమిన్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ బెంజమిన్ మృతి బాధాకరమని, ప్రజా సేవలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు వొడ్డె రాజమౌళి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని బెంజమిన్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దు

**ప్రభుత్వ హామీ మేరకు రూ.10 వేల వేతనం చెల్లించాలి**

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**

**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):**ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించవద్దని, ప్రభుత్వ హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ పథకాన్ని నిర్వహిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేయవద్దని కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించవద్దని డిమాండ్ చేస్తూ జూలై 18వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు



మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కమిటీ సీఐటీయూ ఆధ్వర్యంలో పిలుపునిచ్చిందన్నారు. ప్రభుత్వ హామీ మేరకు రూ.10 వేల వేతనం చెల్లించడంతో పాటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.డి. రఫియా, జిల్లా కమిటీ సభ్యులు సరిత, మధునమ్మ, సబితా, ఎం.డి. రబియా తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలి

**నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):**రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ విష్ణు ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం, భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడం వంటి పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుత ఖరీఫ్‌తో పాటు రానున్న రబీ సీజన్‌లోనూ నీటి లభ్యత విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని మొదటి ప్రాధాన్యతగా తాగునీటి అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఉందని, గొల్లవాగు ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టుల్లోనూ వరి సాగుకు అవసరమైన స్థాయిలో నీరు అందుబాటులో ఉండే అవకాశం లేదని పేర్కొన్నారు. ఒక ఎకరా వరి పంటకు అవసరమయ్యే నీటితో సుమారు 3 నుంచి 4 ఎకరాల్లో తక్కువ నీటితో సాగు చేసే పంటలను పండించవచ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి నాట్లు వేస్తే పంటకు అవసరమైన నీరు పూర్తిస్థాయిలో అందక పంట ఎండిపోయే ప్రమాదం, దిగుబడి తగ్గడం, ధాన్యం నాణ్యత దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. నీటి కొరత కారణంగా వరి గింజ పరిమాణం తగ్గి దిగుబడి తగ్గడంతో పాటు పంటను మార్కెట్‌లో విక్రయించడంలోనూ రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు, అలసందులు వంటి తక్కువ నీటితో సాగు చేయగల పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. ఈ పంటలకు అవసరమైన మేరకు నీటిని అందించగలిగే అవకాశం



ఉన్నందున విజయవంతంగా సాగయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన విత్తనాలను అందించే చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు తదితర పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తోందని, మొక్కజొన్నకు కొన్ని సందర్భాల్లో బహిరంగ మార్కెట్‌లో కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర కూడా లభిస్తోందని తెలిపారు. నీటి లభ్యత, వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జూన్ 1వ తేదీ నుంచే రైతులకు పంటల ఎంపికపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ కొంతమంది రైతులు వరి సాగు చేయాలని నిర్ణయిస్తే భవిష్యత్తులో నీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలమట్టాలు తగ్గిన నేపథ్యంలో బోర్లపై ఆధారపడే రైతులు సైతం నీటి సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉందని, రైతులు పరిస్థితులను అంచనా వేసి నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత నీటి పరిస్థితులపై రైతులకు వాస్తవ పరిస్థితిని వివరించి, పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించడంలో మీడియా సంస్థలు కూడా భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నీటి లభ్యత, వర్షపాతం విషయంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టడం అవసరమని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించాలంటే వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంచుకోవాలని, ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేసి నీటి కొరతతో పంట నష్టపోయే కంటే మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు, అలసందులు వంటి పంటలను సాగు చేయడం రైతులకు ప్రయోజనకరమని తెలిపారు. రైతులు నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకొని వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ, సాగునీటి శాఖల అధికారుల సూచనలు పాటిస్తూ పంటలను ఎంపిక చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అమూల్యమైనవి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్





**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.నరేందర్ రాథోడ్ అన్నారు. మంచిర్యాల పట్టణంలోని గొల్లవాడ యూనియన్ ఆఫీస్ సమావేశ మందిరంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల గర్మిళ్ల వారి ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్య సిబ్బంది వద్ద క్రమం తప్పకుండా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు నిర్ధారణ అయితే ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందని తెలిపారు. లయన్స్ క్లబ్ మంచిర్యాల గర్మిళ్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అమూల్యమైనవని ఆయన కొనియాడారు. ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి, మోతె బిందు ఆపరేషన్లకు అర్హులైన వారిని గుర్తించడం అభినందనీయమన్నారు. అర్హులైన వారిని తమ వాహనంలో కరీంనగర్ రేకుర్తి కంటి దవాఖానకు తరలించి, ఉచితంగా ఆపరేషన్లు చేయించడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం గొప్ప విషయమన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలు అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాల ఫ్రేమ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సదానందం, వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుర్రాల చక్రధర్ రావు, జోనల్ చైర్‌పర్సన్ ముఖేష్, అధ్యక్ష, కార్యదర్శులు నేరెళ్ల శ్రీనివాస్, కాసం మల్లికార్జున్, ఐ క్యాంప్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాందేవ్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, రేకుర్తి కంటి దవాఖాన వైద్యులు, ఏఎన్ఎంలు, నేత్ర చికిత్స కోసం వచ్చిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు కొనసాగించాలి

**420 హామీలను విస్మరించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా**






**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):**కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలు కొనసాగించాలని, 420 హామీలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ విమర్శలు గుప్పించారు కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపుమేరకు, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆదేశాను సారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మంచిర్యాల కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన ఈ ధర్నాలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, టీజీబీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నడిపెల్లి విజిత్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి, అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు. హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టడం సరికాదన్నారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలు వేలాది కుటుంబాలకు అండగా నిలిచాయని తెలిపారు. పేదల జీవితాల్లో కొంతమేర ఆర్థిక భరోసా కల్పించే ఇలాంటి పథకాలను కొనసాగించాల్సిన ప్రభుత్వం వాటిని నిలిపివేసే పరిస్థితి తీసుకురావడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు ప్రశ్నిస్తుంటే అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందన్నారు. కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని విజిత్ కుమార్ డిమాండ్ చేశారు. పథకాలను నిలిపివేస్తే పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ముఖ్యంగా ఆడపిల్లల వివాహాల సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా కొనసాగించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను కొనసాగించకపోతే ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై మరింత ఉధృతంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు. సెప్టెంబర్ 9న కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకంపై నమోదైన పిటిషన్‌కు సంబంధించి ప్రభుత్వం తరపున అప్పీల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అప్పీల్ చేయని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి నివాసాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. పేదల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గత ప్రభుత్వ పథకాలను నిలిపివేయడం ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని విజిత్ కుమార్ అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకుని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు కూడా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ ధర్నా ప్రదేశానికి చేరుకుని బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడారు. మంచిర్యాలలో కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలపై జరుగుతున్న నిరసనల వివరాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ధర్నా కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, టీజీబీకేఎస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ నాయకులు, విద్యార్థి విభాగ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

ఆగస్టు 18లోపు పేరు పెట్టాలి.. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఉద్యమం?

మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్

**ఆసిఫాబాద్ , ఆగస్టు 17 (ప్రజా జ్యోతి** దళిత--బహుజన విప్లవ వీరుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వారోత్సవాలను ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ విగ్రహాలు ఉన్న ప్రాంతాల్లో విగ్రహాల వద్ద, లేని చోట్ల చిత్రపటాలను ఏర్పాటు చేసి జయంతి వేడుకలు నిర్వహించాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి జయంతి వారోత్సవాల ను విజయవంతం చేయాలని కోరారు. సుమారు 350 ఏళ్ల క్రితమే రాచరిక పాలన, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ, అధిక పన్నులు, దోపిడీ, అణిచివేతలకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ పోరాడారని తెలిపారు. ఆయన పోరాట స్ఫూర్తిని నేటి తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.




**గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

50 ఏళ్లు నిండిన అర్హులైన గీత కార్మికులందరికీ పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని కేసరి ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గీత కార్మికుల లైసెన్సులను పునరుద్ధరించి వారి జీవనోపాధికి అండగా నిలవాలని కోరారు. కొత్తగా లైసెన్సులకు దరఖాస్తు చేసుకున్న అర్హులకు 30 రోజుల్లోపు లైసెన్సులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి**

ఆగస్టు 18లోపు జనగామ జిల్లాకు 'సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్' పేరు పెట్టాలనే డిమాండ్‌ను ప్రభుత్వం అమలు చేయాలని కేసరి ఆంజనేయులు గౌడ్ కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ప్రజాస్వామ్య ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల సాధన కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి

### జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

### పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం ముందుకు సాగాలి బైరగొని సతీష్ గౌడ్

**కొమురం భీం జిల్లా బ్యూరో ప్రతినిధి (వాంకిడి) ఆగస్టు 17 ప్రజా జ్యోతి** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వారోత్సవాలను ఆగస్టు 18 నుంచి 25వ తేదీ వరకు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని జై గౌడ జాతీయ కమిటీ కొమురం భీం జిల్లా అధ్యక్షుడు తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ్ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బైరగొని సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు వాంకిడి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సతీష్ గౌడ్ మాట్లాడారు పాపన్న గౌడ్ విగ్రహాలు ఉన్న ప్రాంతాల్లో విగ్రహాల వద్ద, విగ్రహాలు లేని గ్రామాల్లో చిత్రపటాలను ఏర్పాటు చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. జయంతి కార్యక్రమాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీతో పాటు బడుగు బలహీన వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అణగారిన వర్గాల కోసం పోరాడిన మహాయోధుడు సుమారు 350 సంవత్సరాల క్రితం సామాజికంగా వెనుకబడిన వర్గాల ప్రజలను ఏకం చేసి రాచరిక పాలన భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ, అధిక పన్నుల వసూళ్లు దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం సాగించారని సతీష్ గౌడ్ పేర్కొన్నారు సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. అప్పటి సామాజిక రాజకీయ పరిస్థితుల్లో అణచివేతకు గురవుతున్న వర్గాలను సమీకరించి స్వాభిమానం, సమానత్వం కోసం పోరాడిన ధైర్యశాలి అని కొనియాడారు పాపన్న గౌడ్ తన అనుచరులను సంఘటితం చేసుకుని అనేక ప్రాంతాల్లో తన ప్రభావాన్ని విస్తరించారని ప్రజలపై అన్యాయంగా విధించే పన్నులు దోపిడీకి వ్యతిరేకంగా నిలిచారని సతీష్ గౌడ్ వివరించారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం ఉండాలనే ఆలోచనతో ముందుకు సాగిన పోరాట యోధుడిగా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు పాపన్న గౌడ్ గోల్కొండ ప్రాంతంలో తన స్వతంత్ర అధికారాన్ని నెలకొల్పి సామాన్య ప్రజలకు భరోసా కల్పించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు అధికారాన్ని కొద్దిమంది వర్గాలకే పరిమితం చేయకుండా ప్రజల హక్కుల కోసం పోరాడిన స్ఫూర్తిదాయక వ్యక్తిగా నేటి తరానికి పాపన్న గౌడ్ చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు పాపన్న స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని సతీష్ గౌడ్ అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా ఆయన జీవిత చరిత్ర, ప్రజల కోసం చేసిన పోరాటం సామాజిక న్యాయం కోసం అందించిన స్ఫూర్తిని గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలని కోరారు. యువత పాపన్న గౌడ్ చరిత్రను తెలుసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి యాభై సంవత్సరాలు నిండిన అర్హులైన గీత కార్మికులందరికీ పింఛను అందించాలని బైరగొని సతీష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గీత కార్మికుల అనుమతి పత్రాలను పునరుద్ధరించి, వారి జీవనోపాధికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు నూతనంగా అనుమతి పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన గీత కార్మికులకు దరఖాస్తు చేసిన ముప్పై రోజుల్లోపు అనుమతి పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో గీత కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని బైరగొని సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం ఈ డిమాండ్‌పై సానుకూలంగా స్పందించాలని కోరారు ప్రభుత్వం స్పందించకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో దశలవారీగా ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన, సామాజిక న్యాయం సమానత్వం కోసం అన్ని




వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ ఆశయాలను ఆచరణలో కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని సతీష్ గౌడ్ అన్నారు.పాపన్న గౌడ్ 376వ జయంతి వారోత్సవాలను ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించి, మహాయోధుడి చరిత్రను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు

# చెన్నూర్‌లో నిలిచిన రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్

ప్రజావాణిలో బీజేపీ నాయకుల వినతి


**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):**చెన్నూర్ పట్టణంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, అంబేద్కర్ చౌక్ నుంచి రావిచెట్టు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు మధ్యలోనే నిలిచిపోయి నాలుగు నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక, వివరాలు ప్రజలకు తెలియజేయకుండానే మున్సిపల్ అధికారులు రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించారని విమర్శించారు. రోడ్డు విస్తరణతో పాటు డ్రైనేజీ నిర్మాణం, లైటింగ్ వ్యవస్థపై ప్రజలకు స్పష్టమైన వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. రోడ్ల కూల్చివేతల అనంతరం పేరుకుపోయిన శిథిలాలను తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని,దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ నీరు ఇళ్లలోకి చేరుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మురుగునీటి సమస్యతో ప్రజల ఆరోగ్యం కూడా ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు విస్తరణ, డ్రైనేజీ, లైటింగ్ పనులను వేగవంతం చేయాలని కోరారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని వెంకటేశ్వర్ గౌడ్ కోరారు. సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కౌన్సిల



ర్ దుర్గం అశోక్, గర్రెబెల్లి శాంత, వెంకట నరసయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కాగిత వెంకటేష్, మౌనిక, రౌతు శంకర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రాపర్తి వెంకటేశ్వర్, సీనియర్ నాయకులు కొండ పాక చారి, తలారి రాజులు, తుమ్మ చిరంజీవి, ఆడప శ్రీనివాస్, గడ్డం మల్లయ్య, వెంకట్ రాజన్న, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగి పి. సంపత్ కుమార్‌కు "ఏపీ అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ" అవార్డు

**పలువురి అభినందనలు**



**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి విశ్రాంత ఉద్యోగి, ప్రముఖ ఫోటోగ్రాఫర్ పొడిచేటి సంపత్ కుమార్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. సింగరేణి భూగర్భ గనుల్లో కార్మికులు విధులు నిర్వహిస్తున్న తీరుపై ఆయన తీసిన ఛాయాచిత్రం ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలో ఉత్తమ చిత్రంగా ఎంపికై అవార్డును సొంతం చేసుకుంది. ఇప్పటికే ఫోటో గ్రఫీలో ఇప్పటికే జాతీయ,అంతర్జాతీయ అవార్డులను గెలుచుకోగా మరో అవార్డు సింగరేణి విశ్రాంత ఉద్యోగి, ప్రముఖ ఫోటోగ్రాఫర్ పొడిచేటి సంపత్ కుమార్‌కు రావడం పట్ల పలువురు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 19.8.2026 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ వారు నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలో 100 మందికి పైగా ప్రముఖ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. వారు 510కి పైగా ఛాయాచిత్రాలను పోటీకి సమర్పించగా, వాటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 18 మంది ఫోటోగ్రాఫర్లకు అవార్డులను ప్రకటించారు. ఈ అవార్డుకు ఎంపికైన వారిలో సింగరేణి మాజీ పీఆర్‌ఏ పొడిచేటి సంపత్ కుమార్ కూడా ఉన్నారు. తన ఉద్యోగ జీవితంలో భాగంగా సింగరేణి భూగర్భ గనుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న కఠిన పరిస్థితులు, వారి పని విధానాన్ని ప్రతిబింబించేలా సంపత్ కుమార్ తీసిన ఛాయాచిత్రం జ్యూరీని ఆకట్టుకుని ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ, తనకు లభించిన ఈ అవార్డు వ్యక్తిగతంగా తనకు దక్కిన గౌరవం మాత్రమే కాదని, నిత్యం భూగర్భ గనుల్లో శ్రమిస్తూ బొగ్గు ఉత్పత్తికి పాటుపడుతున్న సింగరేణి కార్మికుల కష్టానికి దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్‌ను పలువురు ఫోటోగ్రాఫర్లు, స్నేహితులు, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులు అభినందించారు.

# శారదా శిశు మందిర్ రోడ్డు వెడల్పునకు మార్కింగ్



**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్‌లో శారదా శిశు మందిర్ రోడ్డు వెడల్పు చేయాలని స్థానిక ప్రజలు మేయర్ ధర్ని మధు గారికి, మున్సిపల్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేయగా, వారు వెంటనే స్పందించారు. సమస్య పరిష్కారానికి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించి, సంబంధిత అధికారులు రోడ్డును పరిశీలించి వెడల్పు చేయడానికి అవసరమైన మార్కింగ్ చేపట్టారు. ప్రజల సమస్యపై వెంటనే స్పందించి రోడ్డు వెడల్పు చర్యలు చేపట్టిన మేయర్ ధర్ని మధు గారికి, మున్సిపల్ కమిషనర్ గారికి 6వ డివిజన్ ప్రజల తరపున 6వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు మున్సిపల్ అధికారులు స్పందించడం అభినందనీయమన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి





**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 17 ,( ప్రజాజ్యోతి ).** ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమం లో అదనపు (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బెంజమిన్ మృతికి నడిపెల్లి దివాకర్ రావు, విజిత్ కుమార్ ల సంతాపం



**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యులు బెంజమిన్ అనారోగ్యంతో నిన్న రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ బెంజమిన్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బెంజమిన్ మృతి బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ అండగా ఉంటామని తెలిపారు.

## ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలి

**టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి**



**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి డిమాండ్ చేశారు. హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో సోమవారం కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన టీఎన్జీవో కేంద్ర కార్యవర్గ సమావేశంలో మంచిర్యాల జిల్లా నుంచి జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య పాల్గొన్నారు. సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై గడియారం శ్రీహరి మాట్లాడుతూ ఉద్యోగులకు తక్షణమే పీఆర్సీ అమలు చేయాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరికీ ఈహెచ్ఎస్ కార్డులు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటైన నేపథ్యంలో ఉద్యోగులకు 17 శాతం హెచ్ఆర్ఏ అందేలా కేంద్ర సంఘం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న అన్ని డీఏలను త్వరితగతిన మంజూరు చేసి చెల్లించాలని కోరారు. 22ఏ పరిధిలో ఉన్న టీఎన్జీవో భూములకు మినహాయింపు కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కేంద్ర సంఘాన్ని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేంద్ర సంఘం చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని గడియారం శ్రీహరి కోరారు. నూతన జిల్లా కార్యదర్శికి ఘన సన్మానం చేశారు. ఇటీవల మంచిర్యాల జిల్లా టీఎన్జీవో కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన బొడ్డు శ్రావణ్ కుమార్ను కేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం నాయకులు, మంచిర్యాల జిల్లా టీఎన్జీవో నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, సంఘం భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు కొనసాగించాలి



**రామకృష్ణాపూర్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):** కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మందమర్రి ఎంఆర్ఓ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. పేద కుటుంబాల ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాలను ప్రభుత్వం కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ రాజారమేష్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూమన్న గౌడ్, బబ్బెర స్వర్ణలత, సుదర్శన్ గౌడ్, రామిడి కుమార్, అనిల్ రావు, ఆర్నె సతీష్, జక్కన్పోయిన కుమార్, వేముల వెంకటేశం, రెవెల్లి ఓదెలు, జిలకర మహేష్, వంశీకృష్ణ, శరత్, రమేష్ రెడ్డి, రామిడి లక్ష్మీకాంత్, రజియా, రాజేశ్వరి, జనా శేఖర్, కొండ కుమార్, క్రాంతి, అబ్బాస్, తిరుపతి రెడ్డి, సూరిబాబు, మేడిపల్లి మల్లేష్, తోట సురేందర్, కనకయ్య, బర్ల సదానందం, రాజశేఖర్, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు కొనసాగించాలి

**బి ఆర్ ఎస్ పార్టీ ధర్నా ఎమ్మార్వో కు వినతి పత్రం**



**ఖానాపూర్ ఆగస్టు 17( ప్రజా జ్యోతి )** తెలంగాణ బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశాలతో గత ప్రభుత్వంలో కేటాయించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలంటూ నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో ధర్నా చేసి అనంతరం తాసిల్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మంజులకు వినతిపత్రం సమర్పించారు పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొనసాగాలని పార్టీ శ్రేణులు డిమాండ్ చేశాయి నాయకులు మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ పథకాలను ఎలాంటి కారణాలతోనూ నిలిపివేయకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సోనాల మండలంలో ప్రశాంతంగా ముగిసిన 'ప్రజావాణి'




**సోనాల, ఆగస్టు 17 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో స్థానిక అధికారులు ఏర్పాటు చేసిన 'ప్రజావాణి' (అర్జీల స్వీకరణ) కార్యక్రమం సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ మల్లేష్, ఎంపీడీవో రత్నాకర్ రావు పాల్గొని ప్రజల నుంచి పలు సమస్యల పై వినతిపత్రాలను స్వీకరించారు. ఈ వారం జరిగిన ప్రజావాణిలో 15 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన అర్జీలను పరిశీలించిన అధికారులు మాట్లాడుతూ.. "ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖాధికారులకు పంపడం జరుగుతుందని. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని" ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాత రికార్డుల కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు




**--పాత ఆధారాలు లేక కుల ధ్రువీకరణకు అవస్థలు**

**--నిబంధనలు సడలించి న్యాయం చేయాలని విజ్ఞప్తి**

**నేరడిగొండ, ఆగస్టు 17( ప్రజాజ్యోతి):**ఎస్టీ లంబాడ కుల ధ్రువీకరణ పత్రం కోసం పాత రికార్డులు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, అధికారులు స్పందించి న్యాయం చేయాలని బొందిడి గ్రామానికి చెందిన సిహెచ్. మమత విజ్ఞప్తి చేశారు. సోమవారం నేరడిగొండ మండల ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గత నెల రోజులుగా కుల ధ్రువీకరణ పత్రం కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ పాత ఆధారాలు లభించక ప్రక్రియ ముందుకు సాగడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 1977 నాటి ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకునేవారని, అయితే నూతన నిబంధనల ప్రకారం 1954 నుండి 1970 మధ్యకాలానికి చెందిన పహాణీలు, ఇంటి పన్ను రసీదులు లేదా ఓటరు జాబితాలను అడుగుతున్నారని తెలిపారు. తమ కుటుంబం తరతరాలుగా బొందిడి గ్రామంలోనే నివసిస్తున్నప్పటికీ, పూర్వీకులకు భూములు లేకపోవడం, చదువుకోకపోవడం వల్ల పహాణీలు, పాత విద్యా ధ్రువపత్రాలు తమ వద్ద అందుబాటులో లేవని వివరించారు. తమ వద్ద 1977 నాటి ఓటరు జాబితా ఆధారాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 1952 తొలి సాధారణ ఎన్నికల నుండి 1974 వరకు జరిగిన ఎన్నికల ఓటరు జాబితాలు (1952, 1957, 1962, 1967, 1971) లేదా అప్పటి ప్రభుత్వ రికార్డులను పరిశీలించి, తమ పూర్వీకుల పేర్లు ఉన్నాయో లేదో నిర్ధారించి ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని కోరారు. పాత రికార్డులు తహసీల్దార్ కార్యాలయంలో లేకపోతే సంబంధిత రెవెన్యూ, ఎన్నికల శాఖల నుంచి సేకరించి ఇవ్వాలన్నారు. పాత పత్రాలు లేవనే కారణంతో విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలకు అర్హులైన వారు దూరం కాకుండా అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, తమ వద్ద ఉన్న 1977 ఆధారాలను పరిగణనలోకి తీసుకుని ఎస్టీ లంబాడ కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని అభ్యర్థించారు.

## పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలి

**ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

**పీసీసీ సమావేశాల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దిశానిర్దేశం**



**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాలకు సంబంధించిన పీసీసీ సమావేశాలు సోమవారం ఉట్నూర్ లోని జీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో, ఐటీడీఏ సమీపంలో నిర్వహించారు. ఈ సమావేశాల్లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఆసిఫాబాద్, 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆదిలాబాద్, 12 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్మల్, అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు మంచిర్యాల జిల్లాల పీసీసీ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయా జిల్లాల్లోని రాజకీయ పరిస్థితులు, పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, కార్యకర్తల మధ్య సమన్వయం, ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటం తదితర అంశాలపై చర్చించా రు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవం తంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచించారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశాలకు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆయా జిల్లాల డీసీసీ అధ్యక్షులు, పీసీసీ చైర్‌పర్సన్‌లు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

## నేరడిగొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు 'ఉత్తమ ప్రిన్సిపాల్' అవార్డు




**నేరడిగొండ (ఆగస్టు 17) ప్రజాజ్యోతి:**భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో నేరడిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షబానా తరన్నుమ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా 'ఉత్తమ ప్రిన్సిపాల్' అవార్డును అందుకున్నారు. విద్యా రంగంలో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యాపక బృందం, సిబ్బంది ప్రిన్సిపాల్ షబానా తరన్నుమ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఆమె పడుతున్న శ్రమ అభినందనీయమని అధ్యాపకులు కొనియాడారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, కళాశాల ఫలితాల మెరుగుదలకు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రిన్సిపాల్ షబానా తరన్నుమ్ ఈ సందర్భంగా తెలిపారు.

## గురుకులంలో అక్రమ అడ్మిషన్లపై విచారణ జరపాలి

**ప్రవేశ పరీక్ష లేకుండానే డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు**




**ఆసిఫాబాద్, ఆగస్టు 17 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమ అడ్మిషన్లపై సమగ్ర విచారణ చేపట్టాలని కేవీపీఎస్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ప్రవేశ పరీక్ష రాయకుండానే కొంతమంది విద్యార్థులకు డబ్బులు తీసుకుని అక్రమంగా ప్రవేశాలు కల్పించారని ఆరోపించారు. పాఠశాలలో పనిచేస్తున్న కొంతమంది ఉపాధ్యాయులు ఇదే పనిగా పెట్టుకుని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి అడ్మిషన్లు కల్పించారని దుర్గం దినకర్ ఆరోపించారు. అంతేకాకుండా విద్యార్థులు చేసిన చిన్నచిన్న పొరపాట్లను కారణంగా చూపి కొందరికి టీసీలు ఇచ్చి, వారి స్థానాల్లో ఇతర విద్యార్థులకు డబ్బులు తీసుకుని ప్రవేశాలు కల్పించారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారంపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. అక్రమ అడ్మిషన్లకు పాల్పడినట్లు తేలితే సంబంధిత ఉపాధ్యాయులతో పాటు ప్రిన్సిపాల్‌పై కూడా చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేశారు.

## విద్య అభివృద్ధికి ఒకేఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది పాఠశాలకు విద్యా వాలంటరీ నియామకం

**వ్యవస్థాపకులు ఒడ్డేపల్లి కృష్ణంరాజు**



**ఖానాపూర్ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** పేద ప్రజల కుటుంబాలతో పాటు గ్రామ అభివృద్ధి వైద్య సహకారంతోపాటు విద్యాసాకారానికి అండగా ఒకే ఆర్ ఫౌండేషన్ ఉంటుందని వ్యవస్థాపకులు ఒడ్డేపల్లి కృష్ణంరాజు అన్నారు ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తురాబాద్ మండలంలోని మారుమూల గ్రామమైన భూత్కూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, ఒకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో కొరత ఉన్న ఒక విద్యా వాలంటీర్‌ను నియమించారు విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలనే ఉద్దేశంతో, ఒకేఆర్ ఫౌండేషన్ ఫౌండర్ ఒడ్డేపల్లి కృష్ణంరాజు తమ స్వంత నిధులతో ఈ విద్యా వాలంటీర్ని నియమించి నెల నెల వేతనం చెల్లించడానికి ముందుకు రావడం హర్షనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పేరెంట్స్ కమిటీ విడీసీలు అభినందించారు ప్రతి విద్యార్థికి మంచి విద్య ప్రతి గ్రామానికి మంచి భవిష్యత్తు అనే లక్ష్యంతో ఒకేఆర్ ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని అన్నారు

## విదేశీయులను ఆకట్టుకున్న ప్రకృతి సోయగాలు



**దిలావర్ పూర్ , ఆగస్టు 17,( ప్రజాజ్యోతి ).**శ్రావణమాసం తొలి సోమవారంఅందులోనూ పంచమి తిథి కావడంతో కదిలి పాపహరేశ్వర ఆలయం భక్తులతో కిక్కిరిసింది. జిల్లా కేంద్రంతో పాటు పొరుగు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నందికొండ వద్ద స్నానాలు ఆచరించిన అనంతరం ఆలయానికి చేరుకుని పాపహరేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఇదే సమయంలో ఆలయాన్ని పలువురు విదేశీ భక్తులు సందర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారు ఆలయ పరిసరాలను ఆసక్తిగా తిలకించారు. పచ్చని అడవుల మధ్య కొలువైన ఆలయం, ప్రకృతి సోయగాలు, ప్రశాంత వాతావరణం తమను విశేషంగా ఆకట్టుకున్నాయని వారు పేర్కొన్నారు. యాంత్రిక జీవనానికి, కాలుష్యానికి దూరంగా ప్రకృతి ఒడిలో గడపడం ఎంతో ఆహ్లాదాన్ని కలిగించిందని విదేశీ భక్తులు తెలిపారు. ఇక్కడి ప్రశాంత వాతావరణం మనసుకు శాంతిని, ఆహ్లాదాన్ని అందించిందని ఆనందం వ్యక్తం చేశారు. శ్రావణ సోమవారం కావడంతో ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది.

# మారు పేర్ల సమస్య పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కృషి చేస్తోంది



**ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్**
**సింగరేణి సీఎండీని కలిసిన ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం**
**-- త్వరలో కమిటీ సమావేశం**

**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):**సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న మారు పేర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తోందని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి కార్యాలయంలో సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం జనక్ ప్రసాద్ నాయకత్వంలో కలిసి సమస్యను వివరించారు .సింగరేణిలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికుల పేర్లలో ఉన్న మారు పేర్ల కారణంగా ఉద్యోగ సంబంధిత హక్కులు, వారసత్వ, కారుణ్య నియామకాలు, సర్వీస్ ప్రయోజనాలు, ఇతర సంక్షేమ ప్రయోజనాల విషయంలో కార్మిక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రతినిధులు సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగి నిరంతర సేవా రికార్డులు, సర్వీస్ వివరాలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిగణనలోకి తీసుకుని మానవతా దృక్పథంతో సమస్యను పరిష్కరించాలని కోరారు. ఐఎన్‌టీయూసీ ప్రతినిధుల విజ్ఞప్తిపై సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత డైరెక్టర్ ప్రస్తుతం అందుబాటులో లేనందున, వారు తిరిగి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో కమిటీ సమావేశం ఏర్పాటు చేసి మారు పేర్ల సమస్యపై సమగ్రంగా చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి దాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్



రామకృష్ణాపూర్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):రామకృష్ణాపూర్‌కు చెందిన రాకేష్ జ్ఞాపకార్థం ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో సింగరేణి ఎలెవన్ విజేతగా, శివాజీ ఎలెవన్ రన్నర్స్‌గా నిలిచారు. విజేతలకు చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యా రాణి, డాక్టర్ రాజా రమేష్ బహుమతులు అందజేసి అభినందించారు. యువత మద్యం సేవించి, అతివేగంగా వాహనాలు నడపవద్దని డాక్టర్ రాజా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో రామిడి కుమార్, జిలకర మహేష్, అరుణ్ రిషి, లక్ష్మీకాంత్, కరుణాకర్, శ్రీకాంత్, మణికుమార్, ఫజల్, తిరుపతి రెడ్డి, పూర్ణేష్, రామ్ చరణ్, శివ, నితీష్, నికిల్, వర్మేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పని చేసే ప్రతి ఉద్యోగి మీ ప్రమాణం యాప్ లో నమోదు కావాలి

**సెన్సస్ హ్యాండ్ బుక్ కొరకు తగిన సమాచారం ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**






నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 17 ,( ప్రజాజ్యోతి ).జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి మీ ప్రమాణం ముఖ గుర్తింపు హాజరు యాప్ లో నమోదు కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన మీ ప్రమాణం యాప్ నమోదు, జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ప్రతి స్థాయి రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మీ ప్రమాణం యాప్ ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు నమోదు కాని శాఖలు వెంటనే నమోదు చేసుకోవాలని ఆదేశించారు. మీ ప్రమాణం హాజరు నమోదులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాఖాధిపతులు తప్పనిసరిగా ఎప్పటికప్పుడు సిబ్బంది హాజరు వివరాలు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. అలాగే జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పన కోరకు, సంబంధిత శాఖల అధికారులు నిర్దేశిత సమాచారం అందించాలని ఆదేశించారు. శాఖల వారిగా అందించే ప్రతి సమాచారం పక్కాగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దొంగల ఆటకు చెక్ పెట్టిన నిర్మల్ పోలీసులు

**దొంగతనాల నివారణ కొరకు జిల్లా ఎస్పీ దేవాలయ చోరీలు, హౌస్ బ్రేకింగ్ కేసుల ఛేదన**

**ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'టైగర్స్ టాస్క్ ఫోర్స్'తో దొంగతనాల ఛేదన 25 దొంగతనాల్లో ఐదుగురు నిందితుల ప్రమేయం**





నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 17 ,( ప్రజాజ్యోతి ).నిర్మల్ జిల్లాలో దేవాలయాలు, ఇళ్లు, దుకాణాలను లక్ష్యంగా చేసుకుని వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను నిర్మల్ జిల్లా పోలీసులు ప్రత్యేక దర్యాప్తు ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల దొంగతనాల నివారణ కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టైగర్స్ టాస్క్ ఫోర్స్ బృందం దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించి, భైంసా ఏఎస్పీ, నిర్మల్ డీఎస్పీ ఆధ్వర్యంలో సీసీ కెమెరా ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, నిందితుల కదలికలు, గత నేరాల వివరాలను విశ్లేషిస్తూ దర్యాప్తు చేపట్టారు.

దర్యాప్తులో అదుపులోకి తీసుకున్న ఐదుగురు నిందితులకు నిర్మల్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 25 దొంగతనాల కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీటిలో 16 కేసులకు సంబంధించిన చోరీ సొత్తును రికవరీ చేశారు.

నిందితుల వద్ద నుండి

3 ద్విచక్ర వాహనాలు

7 గ్రాముల బంగారం

300 గ్రాముల వెండి

5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

నిర్మల్ టౌన్ పరిధిలో పలు కేసుల ఛేదన

నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాదేవ్‌పురం, శాస్త్రినగర్, సోఫీనగర్, గల్లాపేట్ రోడ్, బంగల్‌పేట్ తదితర ప్రాంతాల్లో జరిగిన ఇంటి దొంగతనాలు, కాపర్ వైర్ చోరీలు, ఆలయ చోరీలకు సంబంధించిన కేసులను పోలీసులు ఛేదించారు.

**మహాదేవ్‌పురం:** ఇంటి దొంగతనంలో బంగారం, వెండి ఆభరణాల చోరీ కేసును ఛేదించి సొత్తును రికవరీ చేశారు.

**శాస్త్రినగర్:** ఇంటి దొంగతనంలో నగదు చోరీ కేసును ఛేదించారు.

**దివ్యనగర్ అయ్యప్ప స్వామి ఆలయం:** ఆలయ చోరీ కేసును ఛేదించారు.

**ప్రియదర్శిని నగర్:** ఇళ్లలో జరిగిన దొంగతనాల కేసులను ఛేదించారు. **ఏ.ఎన్. రెడ్డి కాలనీ:** హౌస్ బ్రేకింగ్ కేసును ఛేదించారు. **మహాలక్ష్మివాడ మహాలక్ష్మి ఆలయం:** ఆలయ దొంగతనం కేసును ఛేదించారు. శాస్త్రినగర్ హనుమాన్ ఆలయం: రెండు వెండి కిరీటాలు, ఒక **కవచం చోరీ కేసును ఛేదించారు గొల్లాపేట్ రోడ్:** ఇంటిలో వెండి, నగదు చోరీ కేసును ఛేదించారు బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయం: వెండి చోరీ కేసును ఛేదించారు.

**నిర్మల్ రూరల్ పరిధిలో కేసుల ఛేదన**

తల్వేద రోడ్ వద్ద ఇంటి దొంగతనానికి యత్నించిన కేసులో నిందితుల ప్రమేయాన్ని పోలీసులు గుర్తించారు. కొట్ల-కె గ్రామంలోని రామాలయంలో వెండి ఆభరణాలు, ఇతర వస్తువుల చోరీ కేసును కూడా ఛేదించారు. కేసుకు సంబంధించిన మరిన్ని ఆధారాలను సేకరించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**మామడ పరిధిలో ఆలయ చోరీ కేసు ఛేదన**

కొరిటికల్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెండి ఆభరణాలు, ఇతర వస్తువుల చోరీ కేసులో నిందితుల ప్రమేయాన్ని పోలీసులు గుర్తించారు. కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరించి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సారంగాపూర్ పరిధిలో రెండు ఆలయ చోరీ కేసుల ఛేదన సారంగాపూర్ మండలం వంజర్ మహాలక్ష్మి ఆలయంలో వెండి చోరీ, ఆలూర్ శివాలయంలో వెండి చోరీ కేసులను పోలీసులు ఛేదించారు. లోకేశ్వరం పరిధిలో ఆలయ చోరీ కేసు ఛేదన కిష్టాపూర్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వెండి నాగుపాము ఆభరణం చోరీ చేసిన కేసులో నిందితుల ప్రమేయాన్ని పోలీసులు గుర్తించారు. సాంకేతిక మరియు ఇతర ఆధారాల ఆధారంగా దర్యాప్తు కొనసాగుతోంది. లక్ష్మణచాంద పరిధిలో ఆలయ చోరీ కేసు ఛేదన వాడ్యాల్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో వెండి ఆభరణాల చోరీ కేసులో నిందితుల ప్రమేయాన్ని పోలీసులు గుర్తించారు. మరిన్ని ఆధారాలను సేకరించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**ఇతర కేసుల ఛేదన**

నిర్మల్ టైగర్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిన అనంతరం గత 10 రోజుల్లో నిర్మల్ టౌన్, నిర్మల్ రూరల్ పరిధిలో దొంగతనాలకు సంబంధించిన పలు కేసులను పోలీసులు వేగంగా ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తును రికవరీ చేశారు. నిర్మల్ రూరల్ పరిధిలో కాపర్ వైర్ చోరీ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. బర్కత్‌పురా హౌస్ బ్రేకింగ్ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి బంగారు, వెండి ఆభరణాలను రికవరీ చేశారు. షట్టర్ లిఫ్టింగ్ కేసులో 15 కిలోల కాపర్ వైర్‌ను రికవరీ చేశారు. అలాగే నర్సరీ శాంతినగర్‌లో జరిగిన మొబైల్ ఫోన్ చోరీ కేసును కేవలం 24 గంటల్లో ఛేదించి నిందితుడిని గుర్తించారు. పల్సర్ బైక్ చోరీ కేసులో నిందితుడిని గుర్తించి బైక్‌ను రికవరీ చేశారు.

**సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు**

చోరీ జరిగిన ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, సాంకేతిక ఆధారాలు, నిందితుల కదలికలు, గత నేరాల వివరాలను విశ్లేషించి వారి ప్రమేయాన్ని పోలీసులు గుర్తించారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులను పరస్పరం అనుసంధానిస్తూ దర్యాప్తు చేపట్టడంతో నిందితుల ప్రమేయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే 16 కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేయగా, మిగిలిన కేసులకు సంబంధించి కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులను ఛేదించడంలో కృషి చేసిన భైంసా ఎఎస్పీ సాయి కిరణ్ నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు లింబాద్రి, గణేష్, శ్రీకాంత్, .కె. గఫార్, హెడ్ కానిస్టేబుల్ జగన్ సింగ్, పీసీలు తిరుపతి, సతీష్‌ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు. వరుసగా జరిగిన దేవాలయ చోరీలు, హౌస్ బ్రేకింగ్ కేసులను ఛేదించి నిందితులను పట్టుకోవడంతో పాటు చోరీ సొత్తును రికవరీ చేయడంలో పోలీసు బృందాలు సమన్వయంతో పనిచేశాయని ఎస్పీ పేర్కొన్నారు. దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, దేవాలయాలు, ఇళ్లు, దుకాణాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో ప్రజావాణిలో ఫిర్యాదు

### ఉన్న పథకాలు కొనసాగించలేని చేతకాని ప్రభుత్వం..

**తాండూర్ ఆగస్టు 17 ప్రజాజ్యోతి**ప్రజలకు మాయ మాటలు చెప్పి ఎన్నో హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలు ప్రారంభించేది పోయి కనీసం ఉన్న సంక్షేమ పథకాలు కూడా కొనసాగించలేని దుస్థితికి పరిస్థితి దిగజార్చిందని బీ ఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు. సోమవారం తాండూర్ మండల కేంద్రంలో పార్టీ ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే నిలిపివేసే కుట్రలు పన్నుతోందని ఆరోపిస్తూ ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా తాండూర్ ఐబీ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నిలబెట్టుకోలేకపోతున్నారు. కొత్త పింఛన్లు ప్రారంభించకుండా రేపుమాపు అంటూ దాటవేస్తోందని ఆరోపించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలతో ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిల్లకు ఎంతో అండగా ఉండేవని తెలిపారు. తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ నాయకులు ఉన్న పథకాన్ని కూడా నిలిపివేసే కుట్రలు చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి పథకాలు నిలిపివేస్తే ఎన్నో పేద కుటుంబాలకు తీవ్ర నష్టం అన్యాయం వాటిల్లుతుందని ఆవేదన చెందారు. రైతు భీమా విషయంలో కూడా



కనీస్ ప్రీమియం చెల్లించకుండా రైతు కుటుంబాలకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలు ఎంత కష్ట సమయంలోనూ నిలిచిపోయిందని, ఇప్పుడు పాలకులే కావాలని నిలిపేస్తున్నారు ఆరోపించారు. ధర్నా అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి అక్కడ ప్రజా ఫిర్యాదుల విభాగంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వెంటనే కొనసాగించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి, నాయకులు పూసాల ప్రణయ్ కుమార్, మంగపతి సురేష్ బాబు, గట్టు సంతోష్ కుమార్, ఎలుక రామచందర్, మాసాడి శ్రీరాములు, బోడ సతీష్, జాడి పోశం, అడ్వాల సత్యనారాయణ, బాబుఖాన్,ఇక్బాల్, చింటూ, దుగ్యాల ప్రదీప్ రావు, క్రాంతి కుమార్, శ్రీనివాస్, చోదన్,కోల జ్యోతి, ఎరుకల రాజమణి, గుండేటి లక్ష్మి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులు ప్రారంభించిన కౌన్సిలర్



**రామకృష్ణాపూర్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):**క్యాతనపల్లి మునిసిపాలిటీ 18వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మూడో విడతలో భాగంగా ఇంటి స్లాబ్ నిర్మాణ పనులను కౌన్సిలర్ పల్లె శ్రీదేవి రాజన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డులో ఇళ్లు లేని అర్హులైన పేదలకు విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా అన్ని విధాలా కృషి చేస్తానని కౌన్సిలర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, బోనగిరి రవీందర్, గోళ్ల మల్లేష్, ఎర్రల శంకర్, మహిళా కాంగ్రెస్ నాయకులు రాజేశ్వరి, సృజన తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన

### 74 గంటల ఆమరణ నిరాహార దీక్షకు ముగింపు

### ఎమ్మెల్యే సాంబశివరావు జోక్యంతో

### సింగరేణి అధికారుల హామీ

**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):**సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యల పరిష్కారం కోసం లక్కా శ్రావణ్ గౌడ్ నాయకత్వంలో 8 మంది బాధితులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష 74 గంటలకు చేరుకుంది. సుదీర్ఘంగా దీక్ష కొనసాగడంతో లక్కా శ్రావణ్ గౌడ్, షేక్ బాబర్, ఆకుల సాయికిరణ్ తదితర ముగ్గురు బాధితుల ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. బీపీ తగ్గిపోవడంతో పాటు జ్వరం, నీరసం వంటి సమస్యలతో వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్పందన లేకపోవడంతో హెడ్ ఆఫీస్ ఎదుట బాధితుల ఆందోళన చేపట్టారు బాధితుల ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం నుంచి సరైన స్పందన రాకపోవడంతో మారుపేర్ల బాధితులందరూ ఏకమై కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది కార్యాలయంలోకి వెళ్లే విషయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భద్రతా సిబ్బంది, బాధితుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ యాజమాన్యం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఉన్న బాధితుల ఆరోగ్య పరిస్థితి, ఆందోళనకు సంబంధించిన సమాచారం కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు దృష్టికి వెళ్లింది. అయన బాధితుల వద్దకు చేరుకున్నారు . విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు వెంటనే దీక్షా శిబిరానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, సమస్యలు, డిమాండ్లను స్వయంగా విన్నారు. బాధితుల పరిస్థితిపై




ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వెంటనే సింగరేణి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యపై తక్షణమే స్పందించాలని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యే జోక్యంతో దీక్షా శిబిరానికి సింగరేణి అధికారి...**

ఎమ్మెల్యే సాంబశివరావు జోక్యంతో సింగరేణి జీఎం పర్సనల్ విభాగానికి చెందిన కిరణ్ దీక్షా శిబిరానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. వారి సమస్యలు, డిమాండ్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరపున స్పందిస్తూ ఇక కాలయాపన చేయబోమని, త్వరలోనే కమిటీ నిర్ణయం తీసుకుని నెల రోజుల కాలపరిమితిలో సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు.

**సింగరేణి అధికారి హామీతో 74 గంటల దీక్ష విరమణ.....**

సింగరేణి అధికారి ఇచ్చిన హామీ అనంతరం ఎమ్మెల్యే సాంబశివరావు బాధితులను దీక్ష విరమించాలని కోరారు. సమస్య పరిష్కారం దిశగా సింగరేణి యాజమాన్యం నుంచి హామీ రావడంతో ఎమ్మెల్యే విజ్ఞప్తిని బాధితులు అంగీకరించారు. అనంతరం ఎమ్మెల్యే సాంబశివరావు స్వయంగా దీక్షాకారులకు నిమ్మరసం తాగించి 74 గంటలుగా



కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్షను విరమింపజేశారు. దీంతో 74 గంటలుగా కొనసాగిన దీక్షకు ముగింపు పలికారు. ఎమ్మెల్యేకు బాధితుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . తమ ఆరోగ్య పరిస్థితి విషమించిన సమయంలో స్పందించి, దీక్షా శిబిరానికి చేరుకుని సమస్యలను స్వయంగా విని, సింగరేణి ఉన్నతాధికారులతో తక్షణమే మాట్లాడి స్పందన తీసుకువచ్చిన కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావుకు మారుపేర్ల బాధితులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి షాబిర్ పాషాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆమరణ నిరాహార దీక్షకు సింగరేణి కార్మికులు, కార్మికుల తల్లిదండ్రులు, వివిధ కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. 74 గంటలుగా కొనసాగిన ఈ పోరాటం తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. “సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీని ఇక కాలయాపన చేయకుండా అమలు చేసి, మారుపేర్ల బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలి. ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చే వరకు మా సమస్యపై మా పోరాటం కొనసాగుతుంది” అని బాధితులు స్పష్టం చేశారు.

## గరుడ పంచమి -- భక్తి, ధర్మం, ధైర్యానికి ప్రతీక

గరుడ పంచమి విశిష్టతను చాటే పవిత్ర పర్వదినం



**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజా జ్యోతి):** భారతీయ సనాతన ధర్మంలో ప్రతి పండుగ వెనుక ఒక ఆధ్యాత్మిక సందేశం, పురాణ గాథ, జీవన విలువ దాగి ఉంటుందని ఆధ్యాత్మిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. అలాంటి విశిష్టమైన పర్వదినాల్లో గరుడ పంచమి ఒకటన్నారు. శ్రీమహావిష్ణువుకు వాహనంగా, పరమ భక్తుడిగా, అపారమైన శక్తి, సాహసం, ధైర్యానికి ప్రతీకగా గరుడదేవుడు భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ప్రత్యేక స్థానం పొందారని తెలిపారు. పురాణాల ప్రకారం కశ్యప మహర్షి, వినతాదేవి దంపతులకు గరుడుడు జన్మించాడు. వినతాదేవి కద్రువకు దాసిగా మారినప్పుడు, తన తల్లిని దాస్య విముక్తి చేయాలనే సంకల్పంతో గరుడుడు అమృతాన్ని సంపాదించేందుకు బయలుదేరాడని తెలిపారు. దేవతలతో పోరాడి, అనేక అడ్డంకులను అధిగమించి అమృతకలశాన్ని సంపాదించిన గరుడుడి కథ ఆయన పరాక్రమంతో పాటు తల్లిపట్ల ఉన్న అచంచలమైన ప్రేమకు నిదర్శనమని వివరించారు.గరుడుడి పరాక్రమం, ధైర్యం, భక్తికి శ్రీమహావిష్ణువు ప్రసన్నుడై ఆయనను తన వాహనంగా స్వీకరించారని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. గరుడుడు కేవలం విష్ణుమూర్తి వాహనం మాత్రమే కాకుండా భగవంతుని సేవలో తన శక్తినంతటినీ అర్పించిన మహాభక్తుడిగా పూజలందుకుంటున్నారని తెలిపారు. వైష్ణవ సంప్రదాయంలో గరుడాళ్వారికి ప్రత్యేక గౌరవం ఉందని, అనేక విష్ణు ఆలయాల్లో గరుడునికి ప్రత్యేక సన్నిధి ఉండటమే ఇందుకు నిదర్శనమన్నారు. గరుడ పంచమి ధైర్యం, సంకల్పం, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సమస్యలు ఎంత పెద్దవైనా ధైర్యంగా, నిబద్ధతతో ఎదుర్కొంటే విజయాన్ని సాధించవచ్చని గరుడుడి జీవితం చాటిచెబుతుందన్నారు. తల్లి విముక్తి కోసం గరుడుడు చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, కుటుంబం పట్ల బాధ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం, ధర్మం పట్ల నిబద్ధత వంటి విలువలను ఈ పర్వదినం గుర్తుచేస్తుందని అన్నారు. గరుడుడు సర్పాలకు శత్రువుగా పురాణాల్లో ప్రసిద్ధి చెందారని తెలిపారు. అయితే ఈ అంశాన్ని కేవలం శత్రుత్వానికి ప్రతీకగా చూడకుండా అధర్మంపై ధర్మం, భయంపై ధైర్యం, అజ్ఞానంపై జ్ఞానం సాధించే విజయానికి ప్రతీకగా అర్థం చేసుకోవడం సముచితమన్నారు. గరుడ పంచమి రోజున భక్తులు గరుడదేవుని తో పాటు శ్రీమహావిష్ణువును భక్తిశ్రద్ధలతో పూజించి, విష్ణు సహస్రనామం, విష్ణు స్తోత్రాలు, గరుడ స్తోత్రాలను పారాయణం చేస్తారని తెలిపారు.భక్తి అనేది కేవలం ఆచారాల్లోనే కాకుండా మన ప్రవర్తనలోనూ ప్రతిఫలించాలనే సందేశాన్ని గరుడ పంచమి అందిస్తుందని ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. ప్రస్తుత సమాజంలో కుటుంబ విలువలు, మానవీయ సంబంధాలు మరు గునపడుతున్న తరుణంలో గరుడ పంచమి వంటి పర్వదినాలు మన సాంస్కృతిక మూలాలను గుర్తుచేస్తాయని తెలిపారు. గరుడుడి జీవితంలోని త్యాగం, సేవ, ధైర్యం, కర్తవ్యనిష్ఠ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.

# కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో పాల్గొన్న మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖ

**మంచిర్యాల జిల్లాపై ప్రధానంగా సమీక్ష..**
**పార్టీ, ప్రభుత్వ బలోపేతానికి కార్యాచరణపై చర్చ**

**మంచిర్యాల, 17, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులోని నందిరెడ్డి గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పీఏసీ సమావేశంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి జూపల్లి కృష్ణారావు, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశంలో మంచిర్యాల జిల్లాలో ఎస్ఐఆర్ ఫేజ్-2 కార్యాచరణ ప్రణాళిక, పట్టణ, డివిజన్, మండల కమిటీల నియామకాలు, బీఎల్ఏ-2 కార్యకలాపాల పర్యవేక్షణపై ప్రధానంగా సమీక్షించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల భవనాల నిర్మాణం, జిల్లా, నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుత స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యకలాపాలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు చర్చించారు. మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావడానికి అవసరమైన కార్యాచరణపై సమావేశంలో



దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, గడ్డం వినోద్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి రెహ్మత్, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, లక్సెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి-నర్సయ్య, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు వొడ్డె రాజమౌళి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు, కార్పొరేటర్ ఖలీద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కార్పొరేటర్ పెంట రజిత తదితరులు పాల్గొన్నారు.

# 11వసారి అధ్యక్షుడిగా వినీష్

### ఉపాధ్యాయ సంఘం నేతకు ఘన సన్మానం

**ఆసిఫాబాద్ , ఆగస్టు 17 ప్రజా జ్యోతి** పీఆర్టీయూటీఎస్ వాంకిడి మండల అధ్యక్షుడిగా 11వసారి ఎన్నికైన ఉపాధ్యాయుడు ఉప్రే వినీష్‌ను భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ.. 2006 నుంచి 2026 వరకు 20 ఏళ్లుగా వినీష్ పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయ సంఘం బాధ్యతలు నిర్వహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో నూ ఆయన చురుగ్గా పాల్గొంటున్నారని కొనియాడారు. ఉపాధ్యాయు



ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సమాజ సేవలోనూ ముందుండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, సమాజ అధ్యక్షు డు లహిజి శ్యామ్రావు దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు ప్రకాశ్ ఉప్రే, నూతన్, జైపాల్, రమేష్ జాడే, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర పుణ్యక్షేత్రాలు దర్శించుకునే అవకాశం మన ఆర్టీసీ

డిపో మేనేజర్ పందరి

**దిలావర్ పూర్ , ఆగస్టు 17,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ డిపో నుంచి సెప్టెంబర్ 2 పూరి జగన్నాథ యాత్రకు స్పెషల్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పందరీ తెలిపాడు. సెప్టెంబర్ 2న నిర్మల్ నుంచి బయలుదేరిన ఈ బస్సు తిరిగి 7 వ తేదీన నిర్మల్ కు చేరుకుంటుందన్నారు ఆరు రోజుల ఈ యాత్రకు ఒక్కొక్కరికి రూపాయలు 6400 చార్జి వసూలు చేస్తామని వివరించారు ప్రజలకు కార్తీక మాసంలో పవిత్ర పుణ్యక్షేత్రాలు దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు . 35 మంది ఉంటే చాలు మీకు నచ్చిన పుణ్యక్షేత్రాలకు బస్సు వేయడం జరుగుతుంది అని అన్నారు పుణ్యక్షేత్రాలలో అరుణాచలం రామేశ్వరం పూరి జగన్నాథ్, అయోధ్య, కాశి,ప్రయాగరాజ్ , ఇలా ప్రతి ఒక్క పుణ్యక్షేత్రాలకు ఏసీ బస్సులు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రత్యేకంగా వృద్ధాప్య వయసు వారు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చూసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ



సురక్షితమైన ప్రయాణాన్ని భక్తులందరూ వినియోగించుకొని మీకు ఎలాంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లాలనుకున్న ఆర్టీసీని వినియోగించుకో వచ్చు అని తెలిపారు

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా**

**అన్ని మౌలిక వసతులు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 17 ,( ప్రజాజ్యోతి ).**గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పుష్కరాల పనులు, ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి, నిర్ణీత ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు పలు జిల్లాల కలెక్టర్లతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున, ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా బాసర పుష్కర ఘాట్‌కు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన సౌకర్యాలను సమకూర్చాలని ఆదేశించారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన రహదారులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు తదితర మౌలిక వసతులను తగినన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో పుష్కర ఘాట్లకు మరమ్మతులు చేపట్టి, భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పుష్కరాల కోసం చేపట్టే ప్రతి పనిని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన పుష్కర అనుభవం కల్పించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, బాసర ఆలయ ఈఓ అంజనా దేవి, ఆర్‌డబ్ల్యూఎస్, నీటిపారుదల, పంచాయతీరాజ్ శాఖల ఈఈలు సందీప్, అనిల్, శంకర్, అగ్నిమాపక అధికారి శివాజీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జన్మకో లింగార్చనకు శ్రీకారం

**శ్రావణ సోమవారం ప్రదోషకాలంలో మహాలింగార్చన**

**నిర్మల్ బ్రాహ్మణ సేవా సంఘ భవనంలో**

**భక్తిశ్రద్ధలతో తొలి సోమవారం కార్యక్రమం**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 17 ,( ప్రజాజ్యోతి ).** శ్రావణమాసాన్ని పురస్కరించుకుని నిర్మల్ బ్రాహ్మణ సేవా సంఘ భవనంలో "జన్మకో లింగార్చన" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివైఎస్ఎస్ (వైదిక యజ్ఞ అనుష్టాన సంరక్షణ సమితి) ఆధ్వర్యంలో, నిర్మల్ బ్రాహ్మణ సేవా సంఘ అనుబంధ సంస్థ అయిన బ్రాహ్మణ యువజన విభాగం సహకారంతో శ్రావణమాసంలోని ప్రతి సోమవారం ప్రదోషకాలంలో మహాలింగార్చన నిర్వహించేందుకు కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా తొలి సోమవారం మహాలింగార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

**ప్రదోషకాలంలో ప్రత్యేక పూజలు**

శ్రావణమాసం శివారాధనకు అత్యంత విశిష్టమైన మాసంగా భావిస్తారు. అందులోనూ సోమవారం, ప్రదోషకాలం కలిసి రావడం మరింత పవిత్రమైన సందర్భంగా భక్తులు భావిస్తారు. ఈ నేపథ్యంలో "జన్మకో లింగార్చన" సంకల్పంతో ప్రతి ఒక్కరూ తమ జన్మ నక్షత్రం, కుటుంబ శ్రేయస్సు, ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు, ఆధ్యాత్మిక అభ్యున్నతి కోసం పరమశివుని ఆరాధించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.తొలి సోమవారం నిర్వహించిన మహాలింగార్చనలో భక్తులు, బ్రాహ్మణ యువకులు, సంఘ సభ్యులు పాల్గొని శివనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. వేదమంత్రోచ్చారణలు, శివారాధన, లింగార్చన తదితర కార్యక్రమాలతో భక్తి భావం వెల్లివిరిసింది.

**శివారాధనతో ఆధ్యాత్మిక చైతన్యం**

శ్రావణ సోమవారాల్లో శివుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల మనస్సుకు ప్రశాంతత, కుటుంబంలో శుభపరిణామాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ, యువతను వైదిక సంప్రదాయాలు, సనాతన ధర్మాచారాల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వివైఎస్ఎస్ ( వ్యాస్ ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు."జన్మకో లింగార్చన" ద్వారా ప్రతి




ఒక్కరికీ శివారాధనలో భాగస్వామ్యం కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

**ప్రతి సోమవారం మహాలింగార్చన**

శ్రావణమాసం ముగిసే వరకు ప్రతి సోమవారం ప్రదోషకాలంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కార్యనిర్వాహకులు గాడిచర్ల గౌతమ్ శాస్త్రి, గాడిచర్ల రవిచంద్ర శాస్త్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.అలాగే ఈ కార్యక్రమంలో గాడిచెర్ల గౌతమశాస్త్రి ,గాడిచెర్ల రవిచంద్ర శాస్త్రి సిర్గ హిమాకర్ శర్మ మంగళం పల్లి దత్తాత్రేయ శర్మ ,ఓరుగంటి ప్రశాంత్ శర్మ ఓరుగంటి విజయకుమార్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ఖానాపూర్ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ కొడిమ్యాల వీరేష్ నాన్నమ్మ నర్సవ్వ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండ లాధ్యక్షుడు జంగిలి శంకర్‌తో పాటు పలువురు నాయకులు సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నర్సవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో తర్లపడ్ సర్పంచ్ పోలంపెల్లి సచిన్, ఉప సర్పంచ్ సార్ల నరసయ్య పిఏసిఎస్ డైరెక్టర్ గాజుల గంగన్న గోసంపల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు కలిపే రాజు బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఐ ఆర్ ఓటర్ల సవరణజాబితా విడుదల చేసిన జిల్లా ఎన్నికల

**అధికారి కలెక్టర్ భవిష్ మిశ్రా**



**ఖానాపూర్ ఆగస్టు 17( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాలైన ఖానాపూర్ ఎస్టీ రిజర్వుడు నిర్మల్ ముధోల్ లకు సంబంధించిన ఎస్ ఐ ఆర్ ఓటర్ సవరణ షెడ్యూల్ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ భవిష్ మిశ్రా ప్రకటనలో విడుదల చేశారు ఈ మేరకు వివిధ రకాల ఓటర్ల సవరణలు నమోదు మార్పులు చేసుకోవాల్సిందిగా కోరారు ఓటరు జాబితా జిల్లా ఎన్నికల, అధికారి కలెక్టర్, నిర్మల్ కార్యాలయంలో, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఖానాపూర్ (ఎస్టీ), నిర్మల్, ముధోల్, కార్యాలయాలలో, సంబంధిత అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కార్యాలయాలలో సంబంధిత పోలింగ్ కేంద్రాలు బూత్ లెవల్ అధికారుల వద్ద ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచబడుతుందని అన్నారు ఈ మేరకు తేదిల వారిగా తేదీ 17ఆగస్టు నుండి 16 సెప్టెంబర్ వరకు సదరు ముసాయిదా ఓటరు, జాబితాపై క్లెయిమ్లు అభ్యంతరాలు స్వీకరించబడతా యన్నారు అదేవిధంగా, అర్హత కలిగిన వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఈ గడువులో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు తేదీ 17 ఆగస్టు నుండి 15 అక్టోబర్ వరకు ఓటరు జాబితాపై అందిన, క్లెయిమ్లు మరియు అభ్యంతరాలపై నోటీసులు జారీ చేసి, వాటిని నిబంధనల ప్రకారం విచారించి పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ పకటనలో వివరించారు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ )-2026 షెడ్యూల్ ప్రకారం అన్నీ క్లెయిమ్లు అభ్యంతరాలను, పూర్తిస్థాయిలో పరిష్కరించి, తేదీ 19 అక్టోబర్ న ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ )-2026 తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందని ఎల్. కిషోర్ కుమార్ ఉప జిల్లా ఎన్నికల ఉప అధికారి,అదనపు కలెక్టర్ (రెవెన్యూ), నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల సర్దుబాటు కోసం షెడ్యూల్ ప్రకటించినట్లు ప్రకటనలోతెలిపారు

# అదిలాబాద్ కాంగ్రెస్‌లో మళ్ళీ భగ్గుమన్న వర్గ విభేదాలు

ఇన్చార్జి మంత్రి సమక్షంలో
నే బాహాభాహికి దిగిన కాం గ్రెస్ వర్గాలు
రచ్చకెక్కిన కాంగ్రెస్ పార్టీ వ ర్గాలు

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 17, (ప్రజా జ్యోతి)**గత కొంతకాలం చాప కింద నీరులా సాగుతూ వచ్చిన ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ వర్గ విభేదాలు నేడు మరో సారి రచ్చకెక్కియి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సమక్షంలోనే వర్గాలు బాహాబాహుకి దిగాయి. కాం గ్రెస్ పార్టీలో మరోసారి వర్గవిభేదాలు భగ్గుమనడం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆదిలాబాద్‌లో అప్పటి రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నాయకుడు వి. హనుమంత్ రావు ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో జరిగిన బిసి కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తల సమా వేశంలో ఇలాగే రెండు వర్గా లు బాహబాహికి దిగాయి. అనంతరం సద్దుమణిగిన ఈ వర్గ విభేదాలు మరోసారి రాచ్చకెక్కి బాహబాహికి దిగిన ఈ వర్గాలు మరోసారి బ గ్గుమన్నాయి, గత అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీలో సీ నియర్లమైన తమకు టికెట్లు ఇవ్వాలని సీనియర్లు కొందరు ప్రయత్నాలు జరిపారు అయితే అధిష్టానం గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఫిరాయించిన నేతకు అసెంబ్లీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం పట్ల పార్టీపై తీవ్ర అసంతృప్తి ని వ్యక్తం చేస్తూ అలకచెంది సీనియర్ నేతలు ఒక వర్గంగా ఏర్పడి పార్టీ రెబల్స్ గా రంగంలోకి దిగారు. పార్టీ అధిష్టానం బుజ్జగించి నప్ప టికీ వారు ఏ మాత్రం వినకుండా ఎన్నికల బరిలో నిలిచారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన కంది శ్రీనివాస్ రెడ్డికి అధిష్టానం మొగ్గుచూపి టికెట్టును కట్టబెట్టింది. అధిష్టానం ఆదేశాలను ధిక్కరించి ఎన్నికల బరిలో దిగిన ఆ వర్గాన్ని అధిష్టానం సస్పెండ్ చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆపార్టీ అభ్యర్థి గోర పరాజ యాన్ని చూశారు. ఎన్నికల అనంతరం కొంత కాలం పాటు కూడా సస్పెన్షన్ కు గురై న నేతలు ఏపార్టీలో చేర కుండా అలాగే మౌనంగా ఉండి పోయారు. చివరికి అధిష్టానం అదిలాబాదులో పార్టీని మరింత పటిష్ట పరి చేందుకు వారిని పార్టీలో మ ళ్లీ చేర్చుకుంది. పార్టీలో చే ర్చు కునేందుకు యత్నించి నప్పటికీ ఒకవర్గం వారిని వ్యతిరేకించింది వారి చేరిక పట్ల అసంతృప్తిని వ్యక్తం చేసిన కొందరు నేతలు మొ దట్లో వ్యతిరేకించినప్పటికీ మళ్ళీ అంతా సర్దుకుపోయి ఒకటిగా నిలిచారు. లోలో నా విభేదాలు ఉన్నప్పటికీ చాటి చెప్పారు. కొంతకా లం పాటు ఒకటిగా ఉన్నట్లున టించి లోలోన మదన పడుతూ వచ్చారు. బయట మాత్రం ఇంతకాలం ఒకటిగా కలిసి పనిచేశారు. వీరి వర్గ విభేదాలు మరోసారి రచ్చ కె క్కాయి. ఉమ్మడి ఆదిలాబాద్



జిల్లా ఇన్చార్జి మంత్రి జూ పల్లి కృష్ణారావు ఆధ్వర్యం లో సోమవారం అదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో పిఏసి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ హాజర య్యారు. పిఏసి మెంబరగా ఆహ్వానం అందుకున్న గతంలో బహిష్కర ణకు గురైన సంజీవ్ రెడ్డి తో పాటుగా అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీని వాస్ రెడ్డి వర్గీయులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశం జరుగుతుండగానే ఒక్కరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ బాహ బాహికి దిగారు చివరికి ఒకరిపై ఒకరు బూతు మాటలు తిట్టుకుం టూ దాడికి కూడా యత్నించు కు న్నారు. ఘర్షణ వాతావర ణం నెలకొని కొద్దిసేపు దారి తీసింది. చివరికి పోలీసులు కూడా రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను మెప్పించారు. సంజీవరెడ్డి వర్గీయు లు బయటకు వెళ్లిపోవడం పట్ల ఘర్షణ వాతావరణ ఒక్కసారిగా తగ్గిపోయింది. ఇరు వర్గాలు బాహబాహికి దిగడం పట్ల పార్టీ వర్గాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. పార్టీ ఎదుగుతున్న తరు ణంలో మళ్లీ వర్గ విభేదాలు రచ్చకెక్కడం పట్ల పార్టీ నేతలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కొందరు సీని యర్లుతీవ్ర అసహనం కూ డా వ్యక్తం చేస్తున్నారు. తాను తాను ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలని గత 40 సంవత్సరాల నుంచి పార్టీ లో ఉంటూ పార్టీ కార్యకలా పాలను నిర్వహిస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కి టికెట్లు సాధించి తిరిగి పోటీచేస్తా రని సంజీ వరెడ్డి బాహటంగా ప్రకటిం చారు. కాంగ్రెస్ పార్టీలో సంజీవరెడ్డి వర్గీయుల బలం ఏ మాత్రం లేదని వారిని పార్టీ నుంచి మళ్లీ బహిష్కరించాలని కాంతి శ్రీనివాస్ రెడ్డి వర్గీయులు డిమాండ్ చేశారు. మంత్రి సమక్షంలోనే బాహా బాహుకి దిగడం పట్ల కాంగ్రె స్ పార్టీ వర్గ విభేదాలు మరో సారి అధిష్టానం దృష్టికి వెళ్లి నట్లు తెలుస్తోంది.

## నర్సింహులపేటలో ఇసుక అక్రమ రవాణా జోరు

ర్యాంప్ నుంచి యథేచ్ఛగా ఇసుక తరలింపు
రామన్నగూడెం, జయపురం వైపు విచ్చలవిడిగా అక్రమ రవాణా
అధిక ధరలకు ఇసుక విక్రయాలు.. మాఫియా దందా సాగుతోందంటూ ఆరోపణలు
కళ్లముందే ఇసుక తరలుతున్నా అధికారులు పట్టించుకోరా?

**మహబూబాబాద్ :** నర్సింహులపేట మండల కేంద్రంలోని ర్యాంప్ నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రామన్నగూడెం, జయపురం తదితర ప్రాంతాల వైపు ఇసుకను విచ్చలవిడిగా తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇసుకను అక్రమంగా తరలించడంతో పాటు అధిక ధరలకు విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు దందా సాగిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.మండల కేంద్రం పరిధిలో ఇసుక వాహనాలు యథేచ్ఛగా తిరుగుతున్నప్పటికీ వాటిని అడ్డుకోవడం లేదని

## ఆర్టీసీ డ్రైవర్, శ్రామిక్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**మహబూబ్ నగర్** మహబూబ్నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని జిల్లాలకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ మరియు శ్రామిక్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ప్రక్రియలో మహబూబ్నగర్ జిల్లా నుంచి 21 మంది, నాగర్కర్నూల్ జిల్లా నుంచి 21 మంది, వనపర్తి జిల్లా నుంచి 14 మంది, గద్వాల జిల్లా నుంచి 14 మంది, నారాయణపేట జిల్లా నుంచి 14 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 84 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నారు. వీరిలో 64 మంది డ్రైవర్ పోస్టులకు, 20 మంది శ్రామిక్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు ఉన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతున్నది జిల్లా ఎస్పీ డి.జానకి, ప్రక్రియను పరిశీలించారు.

## కేసీఆర్ చేసినదే అసలైన సోషల్ జస్టిస్

## దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి

**హనుమకొండ :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసినదే అసలైన సోషల్ జస్టిస్ అని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను కేసీఆర్ సాకారం చేశారని, దళితబంధు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో పేద, బడుగు, బలహీన వర్గాలను ఆదుకున్నారని వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. బీసీ, మైనారిటీల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. తొలి డిప్యూటీ సీఎంగా దళిత నేతకు, తొలి స్పీకర్గా బీసీ నేతకు అవకాశం కల్పించడంతో పాటు అన్ని వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు. అయితే రేవంత్రెడ్డి పాలనలో సోషల్ జస్టిస్ ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పరకాల పర్యటనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. సీఎం పర్యటనతో పరకాలకు ఒరిగిందేమీ లేదని, రైతులకు యూరియా అందించడం, నియోజకవర్గానికి సాగునీరు తీసుకురావడం వంటి సమస్యలపై ముఖ్యమంత్రి మాట్లాడలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం తామే చేసినట్లుగా ప్రచారం చేసుకుంటోందని అన్నారు. టెక్స్టైల్ పార్కు, వంద పడకల ఆసుపత్రి వంటి అభివృద్ధి పనులను బీఆర్ఎస్ హయాంలోనే తీసుకొచ్చామని, గత మూడేళ్లలో పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబంపై సీఎం రేవంత్రెడ్డి చేసిన వ్యాఖ్యలను చల్లా ధర్మారెడ్డి తప్పుబట్టారు. రాజకీయ విమర్శలు చేయడంలో హద్దులు పాటించాలని, కుటుంబాల జోలికి వెళ్లడం సరికాదని హితవు పలికారు. కేసీఆర్ వంద జన్మలు ఎత్తినా ఆయనను ఏమీ చేయలేరని, ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఆనవాళ్లను కూడా చెరపలేరని అన్నారు. అక్కంపేట గ్రామం ఇప్పటికీ రెవెన్యూ గ్రామంగా మారిందా లేదా అనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అధికార బలంతో ఏది మాట్లాడినా చెల్లుతుందనే భ్రమలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు

## అనంతపురంలో మర్డర్

అనంతపురంలోని శ్రీనగర్ కాలనీ అయ్యప్ప స్వామి ఆలయం వెనుకవైపు గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. అటుగా వెళ్తున్న స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. నాలుగో పట్టణ సీఐ మస్తాన్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు, హత్యకు పాల్పడిన వ్యక్తుల ఆచూకీ కోసం విచారణ కొనసాగుతోంది.

## రోహిన్ రెడ్డి అద్దె ఇవ్వడం లేదు.. తప్పుడు కేసులు పెడుతున్నాడు

**హైదరాబాద్** కాంగ్రెస్ నేత డాక్టర్ రోహిన్ రెడ్డి తమ ఆస్తిని కబ్జా చేయడమే కాకుండా తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని రాజేందర్ జైన్ అనే వ్యక్తి ఆరోపించారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 44లో రోహిన్ రెడ్డి ఉంటున్న గెస్ట్ హౌస్ తన భార్య పేరుతో కొనుగోలు చేశానని.. ఈ ఇంటికి సంబంధించిన వివాదం పరిష్కరిస్తానంటూ పదేళ్ల క్రితం రోహిన్ రెడ్డి అద్దె పేరుతో దిగాడన్నారు అయితే పెద్ద చెల్లించకపోగా ఇంటిని సైతం ఆక్రమించుకున్నారని ఆరోపించారు. సోమవారం ఇంటి ముందుకు వెళ్లిన రాజేందర్ జైన్ ను పోలీసులు బలవంతంగా పోలీసు స్టేషన్ కు తరలించారు.